Reg. No. 1118

విడివత్రిక అణ్ణన్న.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. WEDNESDAY 14-6-1944 No 64

"స్టార్ రంగూన్ డైమండ్లు"
ఇతర డైమండ్లకంటె మేలైనవి.
ఏ. సుబ్బరాయులు చెట్టి,
షరాఫ్ మర్చంట్,
బిగ్ బజార్ స్ట్రీట్, తిరుచినాపల్లి.
పరాపు లందరివద్ద దొరకును.

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

ఉత్తర ఐరోపా దండయాత్ర

స్వీడను ప్రధాని ప్రకటన

స్టాక్‌హోం, జూన్ 11:

మిత్రమండలి రాజ్యాలు ఐరోపాఖండంపై దండయాత్ర ప్రారంభించుటవల్ల స్వీడనులో కూడ రక్షణపు ఏర్పాటులు వృద్ధిచేయబడెనని నేటి దినం స్వీడను ప్రధాని ఆల్బిను హాన్సనుగారు చెప్పిరి. ఉత్తర ఐరోపాలో కూడ మిత్రరాజ్యాలు దండయాత్ర ప్రారంభింపవచ్చునని యు, అట్టి పరిస్థితి ఉదయించిన తదనుగుణముగ స్వీడను ప్రవర్తింపవలసియుండునని యు హాన్సనుగారు చెప్పిరి.

శనివారంనాడు స్వీడను సైనికాధికారులు ప్రధానసేనాని అధ్యక్షతను సమావేశమై సైనికవిషయములగూర్చి చర్చలు సలిపిరనియు, రిజర్వుదళములను కొన్నిటిని చ్యూటికి రప్పింప తీర్మానింపబడెననియు తెలియుచున్నది. పశ్చిమతీరమున స్వీడను నౌకాదళము సముద్రంలో గనులు వేయుచున్నది.

నేటాలులో భారతీయుల సమస్య

డర్బను వాణిజ్యసంఘం వైఖరి

డర్బను, జూను 12:

నేటాలులోని భారతీయులకు సంబంధించిన సమస్యలనుగూర్చి నేటాలుప్రాంతీయులు కౌన్సిలువారు తయారుచేసినప్రశ్నావళికి డర్బను వాణిజ్య సంఘం వారు (ఆంగ్లేయుల సంస్థ) ప్రత్యుత్తరము పంపుచు నేటాలు పౌరులు విషయమై ఆంగ్లేయులకు భారతీయులకు ఏర్పడిన తగాదాలను అంతమొందించుటకు ఉభయసంఘములకు వసతులనిర్మాణమునకై ప్రదేశాలను ప్రత్యేకింపవలయునని సూచించిరి. పెన్షనుచట్టమును రద్దుచేయవలెనదియు, స్థిరాస్తిని సంపాదించుకొనువిషయమై విధింపబడిన నిర్బంధములను సడలింపకూడదనియు ఈ సంఘంవారు అభిప్రాయము తెలిపిరి.

జపానునావలముంపు

వాషింగటను, జూను 12:

పసిఫికురంగంలో అమెరికా సబ్‌మెరైనులు 18 జపాను నౌకలను ముంచినట్లు ఒక అధికారప్రకటన గానింపబడినది.

కొహిమాతూర్పునసంఘర్షణ

అరదురాశిఖరంమీంచి శత్రువు కదలలేదు

ఎంఫాళం, జూన్ 12: కొహిమాతూర్పున 25 మైళ్లలో శత్రుసేనలు మిత్రసేనలకు తారసిల్లటం, అరదురాకొండ శిఖరంపైనుంచి శత్రువు కదలకపోవటం, మిట్కినాలో యెంత యుద్ధంచేసినా తేలకుండా వుండటం, బిషణ్‌పూర్ రంగంలో పదితావులలో స్వల్పమైన సంఘర్షణలు జరుగుతూండటం- ఇవీ ఇవాళ బర్మాయుద్ధ విశేషాలు.



ఆగ్నేయ ఆసియాకమాండ్ ప్రకటన ఇట్లా చెబుతోంది:- కొహిమా తూర్పున 24 మైళ్లలో జెస్సామీ రస్తాన పురోగమిస్తూన్న మిత్రసేనలకు శత్రుసేనలు తారసిల్లినయి ఇంకా ఆగ్నేయాన కిడిమా పరిసరాల్లో 8 మైళ్లదూరాన విశ్వేనువద్ద శత్రువు అడ్డుతగిలాడు. కర్ంగ్లాటాంబి వుత్తరాన మన పురోగమనం సాగుతోంది. ఇంఫాల్ మైదానంచుట్టూతా మన స్థావరాలపై వూరికే బాదుతున్నాడు గాని మనకు తగలటంలేదు. ఉక్రుల్ రస్తాన నిన్న రాత్రి దెబ్బకొట్టాడు. 18 వ మైలురాయి దక్షిణాన మనపై ఫిరంగిగుండ్లు గుప్పించేశాడు మనం ఎదురు తిరుగేసరికి దారిని బట్టాడు. బిషణ్‌పూర్ పరిసరాల్లో సిల్చార్ రస్తాపై మనసేనల సంచలనం హెచ్చయింది. బిషణ్‌పూర్ వాయవ్యాన నంగాంగ్ వద్ద ఒక శత్రు తిరుగుదాడిని వెనకనడిపించాం.

14 వ సేన పరిశీలకుడు ఇలా వ్రాస్తున్నాడు:

అరదురాకొండ పతన ముహూర్తం నుంచీ, మణిపూరు రస్తాన ముందంజ వెయ్యటానికి మనం కృషిచేస్తున్నాం. కొహిమా పొలిమేరలనుంచి పలాయనం చిత్తగించి నప్పటినుంచి శత్రువు ఎక్కడో నిలబడి మరోవ్యూహాన్ని తీరుస్తానన్నకుంటున్నాం. మాలెక్రి, కిడిమా, విశ్వేనుల రక్షణశ్రేణి అంతర్భాగమై యుంటాయనుకొన్నాం మణిపూరు రస్తాపై కొహిమాకు 14 మైళ్లలో విశ్వేనుపై మనమిత్రుడు విజృంభిస్తున్నాం. కెక్రిమా మనచేతుల్లో పడిపోయింది. విశ్వేనుదగ్గర వాడు ఒక పెద్ద తిరుగుదాడిచేస్తే వాణ్ణి మాడబద్దలకొట్టాం. మూడు ఫిరంగుల పట్టుకున్నాం.

4 వ పేజీ చూడుడు

పాలాపై మిత్రవిమానదాడి

22 శత్రువిమానాల నష్టం

వైరుతిపసిఫిక్, జూన్ 12:

జూను 9 వ తేదీని కారోలైన్సులో పాలాను బాంబుచేసిన మిత్రవిమానాలు 22 జపాను విమానాల నష్టపరచాయని యీదినం తెలుపబడెను.

ట్రక్ దీవిపై మిత్రవిమానాలు దాడిగావించి 14 శత్రువిమానాశ్రయంమీద జల విమానాశ్రయంమీద 60 టన్నుల బాంబులు పడవేసెను. మన విమానాలను ప్రతిఘటించిన 20 విమానాలలో మూడు శత్రువిమానాలు కూల్చబడెను. మన విమానమొకటి నష్టమయ్యెను.

మానోక్వారి రేవుపై జరిగినదాడి ఫలితముగా 6 కోస్తానావలు ఒక చిన్నపడవ నాశమైనవి.

బియాక్ దీవిలో కోరిం చేయందు 8శత్రుపడవలకు బాంబుదెబ్బలు తగిలి ధ్వంసమయ్యెను. రాబాలులోని డాక్యాలంకూడా బాంబు చేయబడెను. రాయిటరు.

500 చదరపు మైళ్ల ఆక్రమణ

"సుప్రీమ్" కార్యాలయంలోని రాయిటర్ ప్రత్యేకవిశేషాలు ఈ విషయములను తెలియజేస్తున్నాడు:

మిత్రసేనలు నార్మండీ కోస్తాపై ప్రస్తుతం 18 మైళ్లదూరంలో పోరాడుతున్నవి. ఛర్బోర్గ్ అడవి దక్షిణానికి చేరినవి. యుద్ధరంగ కుడిపార్శ్వంలో, మధ్యభాగంలో మిత్రసేనలు కొంతవరకు పురోగమించగలిగినవి. వామపార్శ్వంలో ఫిరంగుల సాగుతున్నది. వామపార్శ్వంలో గోమెల్ కొత్తరకపు శకటాలను ప్రయోగించాడు. ఈ ప్రాంతంలో ఇప్పటికప్పుడే మిత్రసేనలు ముందుకు పోగలవని అనుకోవటానికీలేదు. కెన్‌కు తూర్పుగా జర్మనులు గత 48 గంటలలో మూడు ప్రత్యేకదాడులను జరిపారు. ఇవన్నీ తరిమివేయబడినవి. మిత్రసేనలు ఇప్పటివరకు ఆక్రమించుకున్న భూభాగం పొడవు 60 మైళ్లు వుంటుంది. విస్తీర్ణం 400 చదరపుమైళ్లకూ 500 చదరపుమైళ్లకూ మధ్యగావుంటుంది.

కారెంటాన్‌కై యుద్ధం

పరిస్థితులు సందిగ్ధంగా ఉన్నాయి

లండను, జూన్ 12: పీకరయుద్ధానంతరం కారెంటాన్ పట్టణాన్ని అమెరికన్ సేనలు వశపరుచుకున్నవని బర్లిన్ వార్త. ఇది ఛెర్బోర్గ్ ద్వీపకల్ప ఆగ్నేయభాగంలో రస్తాలకూడలి.

ఛెర్బోర్గ్ అరణ్యం మిత్రసేనల అధీనంలోనేవున్నది. అంటే, మిత్రసేనలు సముద్రతీరందాటి 18 మైళ్లపరకు పురోగమించినవన్నమాట.

మాంట్‌బోర్గ్‌వద్ద దాడులు సాగిస్తున్న మిత్రసేనలు ఛెర్బోర్గ్ రేవును సమీపిస్తున్నవి.

కేన్‌కు తూర్పుగా మిత్రసేనలు ఎన్నదగిన పురోగమనాన్ని సాధించలేకపోయినవి. విల్లీ-సర్-మ్యూలిన్‌వద్ద యుద్ధం తీవ్రపరిణతిని పొందుతున్నది.

కేన్‌ప్రాంతంలో రోమెల్ 21-వ 25-వ పాంజెర్ దళాలతో బ్రిటిషు, కెనడియన్ పాంజరదళాలు ఘోరయుద్ధం సాగిస్తున్న వని "సుప్రీమ్" కార్యాలయప్రకటన. కేన్‌కు పార్శ్వభంగ ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్న మిత్రసేనల పురోగమనాన్ని అరికట్టడానికి జర్మనులు అదనపు దళదళాలను ప్రయోగిస్తున్నారు.

చర్చిల్-స్మట్స్

లండను, జూను 12:

బ్రిటిషుప్రధాని చర్చిల్, హార్డ్‌స్మట్స్, బ్రిటిషు సైనిక కార్యాలయాధ్యక్షుడు సర్ ఆలాన్ బ్రూక్, జనరల్ ఐసెన్‌హోవర్, ఆడ్మిరల్‌కింగు, జనరల్ జార్జి మార్షల్, జనరల్ హెన్రీ ఆర్నాల్డ్ విరందరూ ఫ్రెంచి కోస్తాలో మిత్రసేనలు ఏర్పాటుచేసుకున్న "బీచ్‌హెడ్"ను చూశారని అధికార ప్రకటన.

రోమ్‌రంగంలో నాజీవ్యూహం

ఫ్లారెన్సుదక్షిణానమిత్రసేనల ప్రతిఘటింపవచ్చు

లండను, జూను 12:

రోముకు పశ్చిమోత్తరమున మిత్రసేనల పురోగమనం ఏకధాటిగా కొనసాగుచున్నది. ఏడ్రియాటిక్ తీరాన జర్మనులు స్థలాలను లొందరగా వదలి పారిపోతున్నారు. పెస్కారాదినువభాగ మంతయు పూర్తిగా వారు ఖాళీచేశారు. వాన్ మాకెన్సన్ 14 వ సేనలో అతి కొద్దిసైనికులు మాత్రమే మిగిలియున్నారు. వారు కూడా సాధ్యమైనంత త్వరలో తప్పించుకొని పోవటానికి బస్సులదొంగిలించియైనా పోవుటకు ప్రయత్నిస్తున్నారు. అన్నటి పరిస్థితి అతి గందరగోళముగా నున్నదని పట్టుబడిన ఖైదీలు వివరించారు.

రోముకు ఉత్తరమున పురోగమిస్తున్న పంచమసేన 75 మైళ్ల దూరం ముందంజవేసి పోర్టోసాన్‌స్టెఫానోను కలిపే ఒక ఏటిలోని బాటను సమీపించినది. ఈ పోర్టోసాన్‌స్టెఫానోను జర్మనులు ఖాళీచేశాక మనవారు ఆక్రమించారు.

ఈ పంచమసేన టైబరునదికి తూర్పున రీటీకి పశ్చిమముగా 12 మైళ్ల దూరమున గల కాంటాలుపో అను గ్రామమును పట్టుకొనెను. అగ్రసేనలు పొగ్గియోసోమారిల్లాను చేరినవి.

నాజీలు ఫ్లారెన్సు దక్షిణాన ఆగి నిరోధిస్తారా?

ఏ. కే. కుశేషిగారి రీలా వ్రాస్తున్నారు: మార్షలు కెసెల్రింగుసేనలు ఫ్లారెన్సు దక్షిణాన ఆగి మిత్రసేనలను నిరోధించుటకు ఉద్దేశించుచుండవచ్చుననితోచుచున్నది వేరుగా వీడిపోయిన ఒంటరి జర్మను సైనికులు ఫ్లారెన్సు ప్రదేశం చేరకోటానికి వారలకు ప్యాసులు యివ్వబడియున్నవి.

రాష్ట్రీయప్రధానస్థానమైన చీటీని మిత్రసేనలు గత శనివారం ఆక్రమించుకొన్న తరువాత, విల్లామాగ్నా అను గ్రామాన్ని జర్మనులు ఖాళీచేసి యుండిరి.

అరెజానో రంగంలో మిత్రసేనలు శత్రుసేనలను ఎంత తొందరగా తరుముచున్నవో అంత శీఘ్రంగా అవి పలాయన మగుచున్నవి.

ఇటలీ పశ్చిమతీరాన కోస్తాగోడుమీదుగా పంచమసేన నూంటాల్టోకు 17 మైళ్లు ముందుకు తోసుకొని పోయియున్నది

బాల్టియన్ తటాకానికి ఆగ్నేయమున గల మాంటి ఫిమాస్కోన్ అను ముఖ్యమైనరోడు జంక్షను యిపుడు మిత్రవశమైయున్నది. రాయిటరు.

"మిత్రులలోచేరితే మరణదండన"

ఫ్రెంచిప్రజలకు జర్మన్‌సేనాని బెదరింపు

లండను, జూను 12:

జర్మనమీద కత్తిగట్టి ఫ్రెంచిప్రజలెవరైనను పారాడియెడల, అట్టి ఫ్రెంచి దేశభక్తులకు మరణదండన విధింపబడునని ఫ్రాన్సులోని జర్మనుసేనాని ప్యారిసు రేడియోలో ప్రకటించెను. ఈ రేడియో ప్రకటనజరిగిన రెండుగంటలకే స్విజ్జర్లాండు దేశపు రేడియో ఇట్లుప్రకటించెను:- "దేశభక్తులను ఫ్రెంచివారు కొందరు జర్మనులకు వ్యతిరేకంగా మిత్రసేనల పక్షమున జేరి యుద్ధము చేయ సాగిరి. సెయింటుక్లాడు అనే ప్రాంతంలోను, ఆమోనాక్సు అనే ప్రాంతంలోను, మోరెజు అనే ప్రాంతంలోను ఫ్రెంచి తిరుగబాటుదారులును, జర్మను సైనికులకును యుద్ధము జరుగుచున్నది. డిలీక్లాజు అను కోటను పట్టుకొనుటకు ఫ్రెంచి ధిక్కారులు ప్రయత్నము చేయుచున్నారు. ఇది లైయాన్సు-సినీవా రస్తామీద ఎత్తయిన ప్రదేశంలో ఉన్నది. ఇటువంటి పరిస్థితులలో కొత్త జర్మను సేనను సహాయార్థంగా పంపవలసినదని జెస్సుశద్దను జర్మను సేనాని డిజానుకు విజ్ఞాపన పంపుకొనెను. ప్రస్తుతం ఫ్రెంచి ధిక్కారులు తిరుగబాటు చేయుచున్నప్రాంతం కొండలమయంగా ఉంది. స్విజ్జర్లాండుదేశపరిహద్దుల సమీపంలో ఉంది"

ద్వితీయరంగానికి స్థావరం చిక్కినది

దండయాత్రాదళములసేనాని జనరల్‌మాంట్గొమరీ మనఃస్థయిర్యము

నార్మండీ, జూను 11:

మాంటుగొమరీ సేనాని పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పెను:—

సముద్రతీరాక్రమణ యుద్ధములో మనము గెల్చితిమి. ఇంతవరకు జరిగిన దండయాత్రక్రమ్మమంతయును నాకు చాలా సంతృప్తికరంగా ఉంది కాని, ముస్మందు జరుగవలసిన కర్మకాండ ఇంకా చాలా ఉంది. బ్రిటిషుసేనల మకాముకు అమెరికను సేనల మకాముకు మధ్య అంతరాయములు లేవు. మన సేనలన్నియు అవిచ్ఛిన్న శ్రేణిగా ఉన్నాయి. అమెరికనుసేనలు షెర్బోర్గుకు 18 మైళ్ల దూరంలో ఉన్నాయి. ఆర్నీనదికి తూర్పుగా మనసేనలు ఆక్రమించిన ప్రదేశమునుండి మొదలుకొని, షెర్బోర్గుసమీపంలో అమెరికనుసేనలున్న ప్రదేశం వరకు 60 మైళ్ల దూరం కలదు. ఈ 60 మైళ్ల పొడుగునను మనసేనలిప్పుడు విస్తరించియున్నవి. సముద్రమునండి లోతట్టుగా 10 మైళ్లవరకు మనసేనలు చొచ్చుకొని పోగల్గినవి. కొన్నికొన్నిచోట్లు అంతదూరంకూడా ముందుకు

చొచ్చుకొనిపోలేదు. ఈమాత్రపు స్థావరము మనకు యీ సముద్రతీర ప్రాంతములో లభించుట చాలా ప్రయోజనకారి. ఇచటినుండి మన యుద్ధవ్యూహములను సాగింపవచ్చును. కెయిను పట్టణమును మన మెప్పుడు ఆక్రమించగలమో నే నిప్పుడు చెప్పజాలను. కడచిన విషయములగూర్చి మాత్రమే మనము ముచ్చటించగలము ఆ విషయము లైనప్పటికీ, శత్రువుకు తెలియకుండా మాట్లాడుకోవాలి. ఏ విషయమైనా జర్మనుల కిదివరకే తెలిసియుండిన యెడల, అట్టి విషయమునగూర్చి మాత్రమే నేను బహిరంగంగా మీతో మాట్లాడగలను. ఇచటి సముద్రతీర స్థావరములను మనము గెల్చితిమని జర్మనులకు తెలియును. కనక ఆ విషయమై నే నిప్పుడు నెల్లడించినప్పటికీ ప్రమాదము లేదు. మన సేనలు అతివేగంగా కోస్తామీదకొన్ని ప్రదేశాలలో దిగెను. వెంటవెంటనే ముందుకు కొంతవరకు చొచ్చుకొనిపోయెను. ఈ కోస్తా ప్రాంతంమీద సిమెంటు కంకరతో నిర్మింపబడిన గుర్రములు నిరోధములు చాలాకలవు. కాని, మన సేనలు వాని:నన్నింటిని భేదించుకొని ముందుకు పోయెను. ఏదో కొంత జాగా ముందుగా

4 వ పేజీ చూడుడు

రెండవరంగం: నేటిపరిస్థితి

ఫ్రాన్సు సముద్రతీర ప్రదేశాలమీద మిత్రబలాలు దండయాత్ర ప్రారంభించి నేటికి సరిగ్గా వారంరోజులు. ఈ వారందినాల్లో జరపబడిన సంరంభ-వల్ల ఫ్రాన్సు ఉత్తరభాగంలో 60 మైళ్ళ పొడవుగల సముద్రతీర ప్రదేశం మిత్రుల స్వాధీనమైంది. షెర్బో అడవినిమిత్రబలాలు పూర్తిగా ఆక్రమించుకో వడంచేత మిత్రబలాల వశంలో కొచ్చిన భూభాగం యొక్క వెడల్పు 18 మైళ్ళవరన హెచ్చిందని చెప్పవచ్చు. ఈ షెర్బో అడవి ఇదివరలో జర్మనులకు గొప్ప ఆయుధాగారంగా వుపకరిస్తుండేది.

నిన్నటి యుద్ధవిశేషాలలో ప్రధానంగా చేర్కొనదగింది 'కారెంటాన్' పతనం. చెర్బోగ్ ద్వీపకల్పంయొక్క మొదట్లో రాజపోకలకూ, రవాణాలకూ కీలకప్రదేశంగా చెప్పదగింది కారెంటాన్ పట్టణం. ఈ పట్టణంచుట్టు వుండే ప్రదేశం యావత్తూ జర్మనులు జలమయం చేసినప్పటికీ అమెరికను సైన్యాలు మొలలోతు నీటిలోనుంచి వెళ్లి తీవ్రంగా యుద్ధంచేసి. ఈ పట్టణాన్ని పట్టుకున్నారని, ఈ ప్రాంతంలో ఆదివర కెన్నడూ జరగని ప్రచండయుద్ధం ఇక్కడ జరిగిందనీ తెలియవచ్చింది. అంతేకాదు; జర్మనులు కారెంటాన్ పట్టాన్ని వదిలిపెట్ట, 'శత్రునౌకా శతఘ్నుల రంగంగా గురికానట్టి' ఇతర ప్రదేశాలను తమ సైన్యాలను దహనంహరించు చున్నట్లు జర్మను రేడియో ప్రకటించిన వార్త కూడా అందింది.

ఐతే, అనంతరం రాయిటరు విలేఖరి పంపిన వార్తలవల్ల కెరెంటాన్ ఇంకనూ మిత్రవశం కానట్లు తెలుస్తున్నది.

'కా' ప్రాంతంలో తీవ్రపోరాటం

'కా' పట్టణ ప్రాంతంలో రోమెల్‌పాంజరు సైన్యాలకూ, బ్రిటిషు, కెనడా ట్యాంకు దళాలకూ తీవ్రసంఘర్షణ నిన్నటివరకూ జరుగుతూనే వున్నది. 'కా'ను ఎలాగైనా తమ చేతుల్లోనించి జారిపోకుండా చూడటానికై జర్మనులు ఈ ప్రదేశంలో విశేషించి సాయుధదళాలను కుమ్మరిస్తున్నారు. 'కా' నగరానికి దక్షిణంగా విమానాల ద్వారానూ, పెంటువాట్టు వద్ద నౌకలద్వారాను మిత్రులు కొత్తగా తమ బలాలను దింపినట్లు జర్మనులు ప్రకటించారు.

చర్చిలు నవరివారంగా, స్మట్సు సేనానితో కలిసి నార్మండీతీర ప్రదేశం చూచివచ్చినట్లు లండనునుంచి ప్రకటించారు.

ఇంతవరకూ, మిత్రవిమానాలను యెదుర్కొనకుండా, దాగుచుమూతలాడుతూ వచ్చిన 'అబ్బవాపా' (జర్మను విమానబలం) నిన్నటిలో తెరలోపలినుంచి రంగంమీదికొచ్చి, మిత్రవిమానాలతో తలపడుతున్నది.

ఉల్లిపొరంత సన్ని విత్తు
మిటాన్ వాయల్స్
రంగు వేసినవి, అద్దకము చేసినవి, మెర్సిరైజు చేసినవి
ఎ థటాచ్ మెకన్జి స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్, బొంబాయి
K. M.-24

4 విషయములు -
కళ్ళసిరా
శ్రేష్ఠతకు
* శాశ్వతముగా నుండును.
* ధారాళముగా ప్రవహించును.
* త్వరగా ఆరును.
* అడుసున మురికి చేరదు.
ఏ షాపులో నైనా దొరకును.
ఎస్. విశ్వనాథం అండ్ కో.,
44, బందరువీధి, మదరాసు. — — మెయిన్‌రోడ్డు, విజయనగరం.

ప్రతిచోటను దొరకును
36% CARBOLIC GLYCERIN SOAP
BOMBAY SOAP FACTORY
BROWN & POISON'S BOMBAY DOCTOR'S MEDICAL SOAP
ప్రతి విళ్ల కాగుదోళ్ళు కాలన్‌లో ప్యాకింగు చేయబడినవి.
హాస్పిటల్సు, వైద్యశాలలు, మొదలైన చోట్ల విశేషముగా వాడబడుచున్నది.
డాక్టర్లచే ఆమోదింపబడినది.
బాంబే సోప్ ఫ్యాక్టరి
బొంబాయి 3. స్థాపితము : 1904.

WANTED

WANTED 300 CANDIDATES desirous of jobs in Railways. Monthly Scholarship & Uniform. Rail fare paid. Apply with stamp to:- The Superintendent, Railway Training School, Ambala City.

వేలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానముల బంగారు వెండి వగైరా.

తిరుమల తిరుపతి దేవస్థానములలో రాబడిన బంగారు, వెండి, నగలువగైరా వస్తువులు 1944 సం॥ జూన్ నెల 19 తేది సోమవారం పగలు 2 గంటలు మొదలు సిమ్మట ఏలం పూర్తిఅగువరకు ప్రతిదినము పగలు 1 గంటకు ప్రారంభించి తిరుపతి దేవస్థానం కచ్చేరిలో యేలం వేయబడును. సదరు ఏలములో సవాల్ చేయగోరువారు ముందుగా రు. 200-0-0 ధరావత్తు కట్టవలయును.

బి. వి. శ్రీహరిరావునాయుడు,
కమీషనరు.

నోటీసులు

దేవాంగిరి కాటన్ మిల్సు లిమిటెడ్,
దేవాంగిరి

దక్షిణ యిండియా అనంతపూరు జిల్లాలో కొంతమంది మా కంపెనీ తరపున వాటాలను వసూలు చేయుచున్నట్లు తెలియవచ్చినందున, యిందు మూలమున యావన్మందికి తెలియజేయున దేమనగా, 1938 మొదలు వసూలుకు కంపెనీవారు యే వాటాలు గూడ జారీ చేసియుండలేదు. కృత్రిమమైన కాన్వాసింగు ఆధారపరచుకొని యెవరైన డబ్బు చెల్లించినచో, వారి స్వంతబాధ్యతపై చేయుచున్నట్లుగా తలంపవలెను.

దేవాంగిరి 7-6-1944. } దేవాంగిరి కాటన్ మిల్సు, లిమిటెడ్.

ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తా॥ వెలగలేరు గ్రామ కౌపురస్తులు నరజాడ చిన్నయ్యగారి కుమారుడు నరసింహమూర్తి యిందుమూలముగా అందరికి తెలియజేయున దేమనగా నా మూడవకుమార్డు బ్రహ్మం అను వానికి ఒక మైనరుకుమారు డున్నాడు. సదరు బ్రహ్మం ప్రజల దుస్సలహావల్ల సమిష్టి కుటుంబ ఆస్తిని భిన్నముచేయడపు దురుద్దేశ్యముతో కుటుంబమేనేజరు నేనై యుండగా కుటుంబ మెంబరులకు తెలియకుండ వాడు అనవసరముగా బుణములు చేయడపు ప్రయత్నములోఉన్నట్లు తెలియుచున్నది. కాబట్టి సదరు బ్రహ్మంచేసే బుణములు కుటుంబ ఉపయోగపు నిమిత్తము కావు గనుక కుటుంబ ఆస్తిపైన అట్టి బుణములేవియు బైండు చేయనేరవు.

వెలగలేరు 11-6-44 } యిట్లు, నరజాడ నరసింహమూర్తి,

వేలము నోటీసు

శ్రీ విజయనగరం సంస్థానం జామి శాఖాలోచేరిన ఈ దిగువ వివరించిన గ్రామముల తాలూకు బంజరుభూములు సాను హక్కు శ్రీ విజయనగరం ఎస్టేటు కలక్టరువారు 23-6-44 తేదీని మధ్యాహ్నం 3 గంటలకు గోపాలపల్లి శ్రీ సంస్థానం బంగళాలో బహిరంగముగా వేలం వేయుదురు. పూర్తి వివరములు జామిశాఖా ఆమీను గారికి వ్రాసి తెలుసుకోవలెను.

యాలంభూముల వివరం

క్రిష్ణాపురం సర్వే నెం.	64	యా.	39-15
ముషిణిపల్లి	,, 33/A	,,	35-14
,,	,, 100	,,	33-22
,,	,, 108A	,,	53-61
,,	,, 110	,,	20-34

(సం) కే. ఎన్. అనంతరామన్,
ఐ. సి. యస్. యెస్టేటు కలక్టరు.

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుకు తీసికొనబడును.

3 నెలలకు సం॥ నకు 2%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 30-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
1944 సం॥ జూన్ 14 బుధవారం
బు॥ అ ప 10-15 ఉ భా తె 4-31 వర్జ్యం ప 3-6 మొ 4-35 కు.
బ॥ నవమి జూన్ 15 గురువారం
గు॥ న ఉ 7-57 దశ తె 5-39 రే రా 3-2 వర్జ్యం ప 3-46 మొ 5-16 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ అష్టమి
బుధవారము

ప్రత్తి, బట్టల ఉత్పత్తి

తినుటకు తిండి, కట్టుకొనుటకు గుడ్డ, మానవజీవితానికి ఈ రెండూ కనీ సావసరాలు. ఈ రెండిటి యందునూ ప్రతి ప్రాంత మూ స్వయంసమృద్ధముగ నుండవలెను. 'వీనికొరకు అన్యులపై నాధారపడుటకంటె అవమానకర మగు విషయముండదు.' అని గాంధిమహాత్ముడూ, కాంగ్రెసు నాయకులూ ఇరువదియేండ్లుగా ఉద్ఘోషించుచున్నారు. వారి హెచ్చరికను ఉపేక్షించుటవలన గత మూడు నాల్గేండ్లలోనూ ఆహారపదార్థాల కొరకూ, గుడ్డలకొరకూ ఎట్టి అవస్థలుపడుచున్నదీ ఈ దేశము నందలి ప్రజలకు అనుభవైక వేద్యము. మొన్న మదరాసుబట్టల వర్తకసంఘ రజతోత్సవ సందర్భమున ప్రసంగించిన వర్తకప్రముఖులలో గూడ చాల మంది, ఒక విధముగా ఇట్టి స్వయం సమృద్ధి సిద్ధాంతమునే ప్రతిపాదించుట గమనింపదగి యున్నది.

వారిలో శ్రీ సమ్మాళ్వార్ గారు నుడివినటుల ఈ రాష్ట్రమున కావలసినంత ప్రత్తి ఉత్పత్తి యగుచున్నది. నూలు మిల్లులు గూడ చాల గలవు. కాని వానిలో నేత ఏర్పాటులు లేవు. అందుచే ఇంత ప్రత్తి, ఇన్ని మిల్లులూ ఉన్నా, ఇచటి ప్రజలు బట్టలకొరకు అన్యరాష్ట్రాలమీద ఆధారపడవలసి వచ్చుచున్నది. ఈ విషయమున దక్షిణ జిల్లాలకంటె తెలుగుజిల్లాల స్థితి మరింత శోచనీయము. రాయలసీమ ప్రాంతాలూ కోస్తా జిల్లాలూ అపారమగు ప్రత్తి పండించుచున్నను ఆ ప్రాంతాలలో ఒక్క నూలు మిల్లు గూడా లేదు. తమకు కావలసిన నూలుకూ బట్టలకూ గూడ ఆంధ్రదేశం పూర్తిగా దక్షిణాజిల్లాల మీద, బొంబయి, అహమదాబాదు మొదలగు దూర ప్రాంతాల మీదనే ఆధారపడి వుంటున్నది.

ఈ రాష్ట్రంలో వున్న నూలు మిల్లులైనా ప్రత్తి సప్లయిలలో స్వయం సమృద్ధముగ నున్నవా యనిన అదియును లేదు. మేలు రకపు సన్ననూలు కావలెననిన యెడల, పొడుగైన 'పోచలు' గల పెద్ద ప్రత్తి కావలసి యున్నది. ప్రస్తుత మీ రాష్ట్రమున విశేషముగ సాగగు పొట్టి ప్రత్తి అందు ఉపయోగింపదు. అందుచే, సర్ ఎం. ముత్తయ్యచెట్టిగారు నుడివినటుల మిల్లులలో చాల భాగ మిప్పుడు పొడుగుప్రత్తి ఈజిప్టు, అమెరికా మొదలగు అన్యదేశములనుండి దిగుమతి చేసుకొనవలసివచ్చుచున్నది. ఈ పొడుగు ప్రత్తిని ఈ దేశమునందే తగినంతగ పండించుచో, విదేశములనుండి దిగుమతు లనవసర మగుటయే గాక, రైతుల ఆదాయము గూడ హెచ్చును. ప్రభుత్వమువారు తగు నీటిపారుదల సౌకర్యముల కల్పించుచో, రైతు లీ మేలు రకముల ప్రత్తిని సాగు చేయుటకు ఎట్టి ఆటంకమునుగాని చెప్పెద రని తలంచుటకు అవకాశము లేదు. అయినను ప్రభుత్వమువారునూ, పార్లమెంటుసభ్యులునూ పొడుగు ప్రత్తి ఉత్పత్తిని గురించి గట్టి ప్రయత్నములు గావింపకుండుట శోచనీయము.

చెన్నరాష్ట్రమునందలి—అందు ముఖ్యముగ తెలుగు జిల్లాలయందలి వర్తకులునూ, రైతులునూ ఈ రెండు విషయముల యందును, దీక్షతో కృషిసల్పుచో, చేమగ్గములకు గావలసిన నూలుకొరకు గాని, ప్రజలకు గావలసిన బట్టల నప్లయి కొరకు గాని, అన్యుల అర్థించవలసిన దుస్థితిని అచిరకాలముననే తొలగించుకొనుట కష్టసాధ్యము గాదు.

కాగితపు నిషేధములు

ప్రస్తుతము సప్లయి యగుచున్న కాగితము చాలక ప్రజ లిప్పటికే చాల అవస్థలు పడుచున్నారు. కాగితముల కరవుచే పుస్తకముల ప్రచురణ చాలవరకు తగ్గిపోయినది. పాఠశాలలయందు పఠనీయగ్రంథముల వెలలు విపరీతముగ హెచ్చుట యే గాక, గ్రంథములు లభించుట గూడ దుస్సాధ్యమగుచున్నది. ఇక వార్తాపత్రికలు పడుచున్న అవస్థలకు అంతులేదు. వీనిలో చాలభాగము పరిమాణము తగ్గి శల్యావశిష్టమగు అస్థిపంజరముల వలె బయల్పడుచున్నవి. ప్రకటనలకును ఇతర పనులకును అవసరమగు కాగితము లభింపక వర్తకులును పారిశ్రామికులును గూడ చాల అవస్థలు పడుచున్నారు. దీనిచే వాణిజ్యము కుంటుపడుచుండుటయే గాక, విద్యావ్యాప్తికి గూడ ఆటంకముగ నున్నది. ఇంత వరకున్న కాగితపు నిషేధములతోనే ప్రజ లింత అవస్థలుపడుచున్న సమయమున, ప్రభుత్వము వారిపుడు కాగితముల సప్లయిని కంకను తగ్గించుచు కొత్తగ మరికొన్ని నిషేధములు ప్రకటించుట శోచనీయము.

ఈ కాగితపు కరవు, ఆకస్మికముగ నేర్పడినది గాదు. మొదటి నుండియు అధికారులకు దెలిసినదే. అయినను, ప్రభుత్వమువారు, సంగ్రామ మారంభమైన దాది నేటివరకును, కాగితపు కొత్త యంత్రాలయముల స్థాపనకు ఎట్టి ప్రయత్నమును గావింపలేదు. సరిగదా, దేశమునందున్న కాగితపుయంత్రశాలలకు, కావలసిన బొగ్గును ముడిపదార్థములును సప్లయి యగునటుల జూచుటకు గూడ ఏ మాత్రము శ్రద్ధ వహింపలేదు. అధికారుల లోపము వలన చాల పేరు మిల్లులు, పని చేయజాలక చాల రోజులు, పని కట్టిపెట్టి కూర్చొనవలసివచ్చెను. దాని ఫలితములనే ఇపుడు ప్రజలు ఈ నిషేధముల రూపమున అనుభవింపవలసి వచ్చినది. అందుచే నీ కాగితపు కరవు చాల వరకు అధికారుల ఉపేక్షవలననే సంభవించిన దని చెప్పుట సత్యదూరము గాదు.

గాంధి - పయనీరుపత్రికా సంపాదకుల సమావేశము

లక్నో, జూను 12:

గాంధిమహాత్ముని కార్య దర్శియగు పారీలాల్ గారితో ఉత్తరప్రత్యుత్తరములు జరిపినమీదట, పయనీరు పత్రికా సంపాదకులను ఎచ్. ఇ. బి. కాన్లీగారు మహాత్ముని చూచుటకు మంగళవారమునాడు బొంబాయికి బయలుదేరుచున్నారు.

అ. ప్రె.

గాంధిజీస్థితిలో అభివృద్ధి

త్వరలో నేటి బలహీనత తొలగునని నమ్మకము

బొంబాయి, జూను 12:

"నిన్నటికంటె నేడు గాంధిమహాత్ముని స్థితిలో అభివృద్ధి కనబడుచున్నది. ఆయన యెక్కువ ఉల్లాసముగాను, ఎక్కువ ఆశాపూరితుడుగాను వున్నాడు. త్వరలో తన బలహీనస్థితి తొలగిపోవునను గట్టి నమ్మకముతో ఆయన వున్నాడు." అని నాల్గవసారి మహాత్ముని పరీక్షించి వెలుపలికివచ్చినప్పుడు డా॥ బి. సి. రాయ్‌గారు చెప్పిరి.

ఆదివారము సాయంత్రమే డా॥ రాయ్‌గారు కలకత్తా బయలుదేరి వెళ్లి యుండవలసినది. కాని యింకొకరోజు వుండవలసినదని మహాత్ము డడిగెను. డా॥ రాయ్‌గారి సామానులను స్టేషనుకు తీసికొనిపోయియుండిరిగూడను. ఐనప్పటికి మహాత్ముని కోర్కెపై రాయ్‌గారు ఆదివారము నాడు ప్రయాణం మానుకొనిరి.

డా॥ రాయ్‌గారు నేడు ఒకగంటపైగా మహాత్మునితో గడిపి, ఆయనను పరీక్షించి తరువాత యిట్లు చెప్పిరి:

ఇంకా ఎక్కువ విశ్రాంతి కావాలి

"గాంధిగారు యింకను చాల బలహీనముగా వున్నారు. దీర్ఘ సంభాషణలవల్ల కలుగు శ్రమకు ఆయన తాళజాలకున్నాడు. ఇప్పటికంటె ఆయనకు యెక్కువ విశ్రాంతి చేకూర్చు టత్యవసరము. ఆయనమూత్రకోశమునందలి బాధ యిప్పుడు చాలవరకు నివారణ మైనది. కొంకిపురుగులు, జీగట విరేచనములకు కారణభూతమగు పురుగులు మాత్రము యిప్పుడు ఆయనను బాధించుచున్నవి కాలక్రమేణ ఈ రెండు బాధలు తొలగిపోవునని నమ్ముచున్నాను. గాంధిగారికి యింకా కొంచెము బలము పట్టగానే యివి తగ్గిపోవును. లోహంచేరిన ఒక దేశీయౌషధము సూచింపబడెను. కాని బలంపట్టుటకుగాను ఔషధం పుచ్చుకొనుటకు మహాత్మునికి యిష్టములేదు. బలవంతంగా ఆయనకు మందు లిచ్చుట మంచిదికాదు. ఎక్కువ విశ్రాంతి యున్నయెడల, ఆయన శారీరకదుర్బలత్వము తొలగిపోవునని తలచుచున్నాను."

ప్రకృతిచికిత్స

ప్రకృతివికిత్సాలయమునకు రావలసిన దని డా॥ దినేశ్ మెహతాగారు గావించిన ఆహ్వానముపై గాంధిజీ పూనా వెళ్లి అచ్చట 15 రోజులుండెదరు. తరువాత సరియైన వసతి యుండినయెడల మహాత్ముడు పూనా పరిసర ఆరోగ్యాశ్రమమున పంచగనీ వెళ్లవచ్చును. తగిన వసతి లేనియెడల జులై 1 తేదీన వారు నాసిక్ వెళ్లవచ్చును.

పత్రికా రచయితలకు మహాత్ముని ప్రత్యుత్తరము

"ఈ మౌనంవల్ల గ్రహింపగల దానిని గ్రహింపుడు" అని బాదాపు 30 మంది పత్రికా రచయితలు జుహూయందలి మహాత్ముని కుటీరములో ఆయనను దర్శించినప్పుడు మహాత్ము డొక కాగితం ముక్కపై వ్రాసెను. నేడు మహాత్ముని మౌనదినము. గురువారం నాడు, ఆయన పూనాకు బయలుదేరి వెళ్లనుండుటచే, నేడు పత్రికా రచయితలను చూచుట కంగీకరించెను. పత్రికా ప్రతినిధులు లోపలికి వెళ్లినప్పుడు మహాత్ముడు, తనకు స్వాభావికమైన పద్ధతిలో, ఒక చాపమీద కాళ్లపై కాళ్లు వేసికొని ఏకాగ్రచిత్తముతో నేమోవ్రాసికొనుచుండెను.

పత్రికా ప్రతినిధులు ఆయన చుట్టు మూగిరి. వారిలో నొకరు క్రిందివాక్యములు కల ఒక కాగితం ముక్కను ఆయనకు పంపిరి. "మౌనసమయములో జరిగిన ఈ సమావేశము పత్రికలవారికి సంతృప్తికలుగజేయుటలేదు. మీకు సంపూర్ణారోగ్యము కలిగి, యిదివరకువలె మాతో మాట్లాడగలుగు సమయమునకై మేము అత్యాపేక్షతో నిరీక్షించుచున్నాము." ఆ కాగితంముక్క మీదనే మహాత్ముడు ఈ క్రిందివిధముగా వ్రాసెను: "అట్లేయగునుగాక! భగవంతు డందులకు తోడ్పడుగాక! ఇరుపక్షములవారును మౌనముగా నుండవలెనని కంట్రాక్టు చేసికొంటిమి. ఈ మౌనమువల్ల మీరేమి గ్రహింపగలరో దానిని గ్రహింపుడు."

మరికొన్ని నిమిషములు నిశ్శబ్దముగా గడిచెను. ఎంతకాల మిచ్చటనుండవచ్చును? అని ఒకరు ప్రశ్నించిరి. సమావేశము పదనిమిషములు జరుగునని అభినయపూర్వకముగా మహాత్ముడు సమాధాన మొసంగెను. "మీరు జుహూకువచ్చినప్పటినుండి అరుణోదయములు మే మిచ్చట వేచియున్నాము. కనుక సమావేశ కాలమును పొడిగింపవలసినది" అని పత్రికారచయితలు సమాధానమిచ్చిరి. దానికి సమాధానంగా మహాత్ముడు ఈ క్రిందిమాటలు వ్రాసెను: "మీలో మంచిగాయకు డున్నయెడల నీ వింకకొంతకాల మిచ్చటనుండవచ్చును. లేనిచో మీరు కాలహరణము గావించుటవల్ల ప్రయోజన మేమి? పత్రికారచయితృవృత్తిలో మౌనమునకు తావులేదు."

ఈ కోర్కె రిపోర్టర్లకు దిగ్భ్రమ కలిగించెను. ఒకరి ముఖము లొకరు చూచుకొను చుండిరి. అప్పుడు పత్రికా రచయితలలో నొకడు ముందుకువచ్చి ఒక కీర్తన పాడెను. ఈ కీర్తన మహాత్మునికి ఆనందము కలుగజేసినట్లు కనబడెను. అందరు ఆశ్చర్యమున్నులగుచుండ మరియొక పెద్ద మనిషి ముందుకువచ్చి మరియొక పాట పాడెదనని చెప్పెను. కాని మహాత్ముడీక్రింది మాటలు వ్రాసెను: "ఇంకా కొందరి గీతములను నేను సంతోష పూర్వకముగా వింటును. కాని, నేను జబ్బుగా నున్నప్పటికి నా కాలమంతయు భారత దేశమునకు అర్పణ చేయబడినది."

అంతట పత్రికా రచయితలు హరిజన నిధికిగాను తమలో దాము కొంత ద్రవ్యము కనులూచేసి, దానిని మహాత్ముని కర్పించి కుటీరమునుండి వెడలివచ్చిరి.

కేరళీయ సమాజమువారి ప్రార్థనలు

మహాత్ముని సత్వర ఆరోగ్య సిద్ధికిగాను నేటిసాయంకాలము బొంబాయి కేరళీయ సమాజసభ్యులు నూర్గురికిపైగా గాంధిమహాత్ముని కుటీరముపట్ల భగవత్ ప్రార్థనలు గావించి మహాత్మునికి 501 రూపాయలు సమర్పించిరి. ఈ బృందమునకు శ్రీ కే. సుబ్రహ్మణ్యంగారు నాయకులుగా నుండిరి గాంధిమహాత్ముడు వ్రాతపూర్వకముగా ఈ క్రిందిసందేశ మొసంగెను. "నేను యనక మీ రిచ్చటికివచ్చి హరిజనులకుగాను ద్రవ్యమిచ్చినందులకెంతయు సంతసించుచున్నాను. దేశమునందలి బీదలఅభివృద్ధికై మీరు గావించుచున్న ప్రయత్నములు ఫలప్రదమగుగాకయని ఆశించుచున్నాను. భగవంతుడు మిమ్ము రక్షించుగాక!"

రాజకీయ స్థితిగతు లింకను బాగా తెలియవు

బొంబాయి, జూను 12:

"జుహూలో, మహాత్ముని కాలములో చాలభాగము ఆరోగ్యముపొందు సమస్యకై వినియోగింపబడెను. ఈ కారణంచేత ఆయన ఉత్తర ప్రత్యుత్తరముల మూలకంగా గాని ముఖాముఖిని నాయకులతో మాట్లాడిగాని దేశమునందలి వివిధ రాజకీయ పక్షముల అభిప్రాయమును పూర్తిగా తెలిసికొనజాలకపోయెను. ఈ పనిని ఆయన పూనాలో సాగించును" అని నేడు మహాత్ముని కార్యదర్శి పారీలాల్ గారు యునైటెడ్ ప్రెస్ వారితో చెప్పిరి.

దేశమునందలి రాజకీయ పరిస్థితు లిప్పుడు మహాత్మునికి పూర్తిగా తెలిసి యున్నవా? అందుపై ఆయన యేమైన ప్రకటన చేయువకాశము కలదా? అను ప్రశ్నకు సమాధాన మొసంగుచు పారీలాల్ గారు పైవిధముగా చెప్పిరి. (యు ప్రె)

సం॥ రా॥ స్థితిగతులను సంపూర్ణానంద్ గారు తెలిపిరి

అలహాబాదు, జూన్ 12:

గాంధిజీ కోరగా, సం॥ రా॥ల మాజీ మంత్రియగు శ్రీ సంపూర్ణానందుగారు సం॥ రా॥ల యందలి రాజకీయ, ఆర్థిక స్థితిగతుల విషయమై మహాత్మునికి నివేదిక పంపిరని తెలియుచున్నది. చెరసాలనుండి విడుదలయైన కాంగ్రెస్‌వాదులు గావించిన తీర్మానములను గూడ ఆయన పంపెను.

మహాత్మునికి బాగా స్వాస్థ్యము కలిగిన తరువాత సంపూర్ణానంద్ గారు గాంధిజీని చూడవచ్చును. (యు. ప్రె)

'యుద్ధం అట్టేకాలం జరుగదు'

గవర్నరుగారి ఉపన్యాసం

మదరాసు, జూను 13:

"చిరకాలం నుండి అనుకుంటున్న రెండోరంగ ప్రారంభమయినది. యుద్ధం తీవ్రంగా జరుగుతున్నా ప్రారంభం బాగానే యుంది. రోమునగరం వశమయినది. ఇటలీలో చాలదూరం పోయినాము. జపానీయులు ఇండియా సరిహద్దులనుండి విరమించుచున్నారు. కనుక యిదివరకనుకున్నంత దీర్ఘకాలం యుద్ధంకొనసాగదేరదని చెప్పగలను" అని గవర్నరుగారు నిన్నను శ్రీ రామకృష్ణ మిషనువారి "నెవ్ మిల్లు" హాస్టెలు భవన ప్రారంభోత్సవం జరుపుచు నుడివిరి. ఇండియాలో ముడిపదార్థాలు ఎక్కువగ నున్నవనియు, జన సంఖ్యయు గలదనియు, కనుక పరిశ్రమలు అభివృద్ధి చేయుచు స్వయసాయానికి భంగం రాకుండా మాడవచ్చుననిరి. యుద్ధానంతర పరిస్థితులను ఇండియా తను యేర్పాటులు చేసుకోవలెను. యుద్ధం ముగిసిన వెంటనే మామూలు పరిస్థితులు రావు. మధ్య కొంత కాలం కష్టపడాలి. ముందింకా గడ్డు దినాలు, యెక్కువ జననాశనం, కష్టం వుండును. అని చెప్పి గవర్నరుగారు రామకృష్ణమిషన్ను అభినందించిరి.

ఉద్యోగవార్తలు

మదరాసు, జూను 13:

హెచ్. బి. జాన్సనుగారు, అనంతపురం సూపరింటెండింగు ఇంజనీరుగ నియమింపబడి.

రెండవ రంగం

1-వ పేజీ తరువాయి

సాయంసంధ్యవేళకు కారెంటాను జ్వాలామయమైపోయింది. రెండు రాత్రులూ, రెండుపగళ్లూ నాజీలు తెగించి పోరాడారు. 11 వ తేదీ రాత్రి ఈ పట్టణంలో అతి భయంకరమైన యుద్ధం జరిగింది. ఫ్రెంచ్ ద్వీపకల్పంలో ఇప్పటివరకు జరిగిన యుద్ధాలలో కారెంటాను యుద్ధమే అతి భయంకరమైనది జర్మనులు ఈ ప్రాంతాన్ని బలయుతం చేసినప్పటికీ, మిత్రసేనలు లోతునీటిలో పోరాడి కారెంటానుపట్టణాన్ని ఆక్రమించుకున్నవి.

మిత్రరాజ్య "సుప్రీమ్" కార్యాలయ ప్రకటన ఇలా తెలియజేస్తున్నది: "యుద్ధ పరిస్థితి సంతృప్తికరంగానే గాక, కొంతవరకు మెరుగుగానే వున్నదని చెప్పవచ్చు. కేన్-టిల్లీ ప్రాంతంలో ఉభయపక్షాల మధ్య ఘోరయుద్ధం ప్రజ్వలించింది. బాయోసెయింట్‌లో రోడ్డు మిత్రసేనలకు కొంత ఆధీనం కింద వచ్చింది.

పారాషూట్లద్వారా దిగిన ఆరవ మిత్రదళం వాయుపార్శ్వంలో భీకరయుద్ధం సాగిస్తున్నది. జర్మన్ కవచదళాలు జరిపిన మూడు ఎదురుదాడులను ఈ సేనలు తిప్పివేసినవి జర్మనులు తమ రిజర్వు దళాలను వుండివుండి కొన్నిటిని పంపుతున్నారు.

సముద్రతీరంలో ప్రస్తుతం మిత్రసేనలకు వశపడిన బీచ్‌హెడ్ పొడవు 60 మైళ్లు; 18 మైళ్లవరకు లోపలికి విస్తరించగలిగారు.

వాతావరణస్థితి మెరుగుగానే వున్నది. మిత్రరాజ్య విమానబలాలభీకర విజృంభణకు వాతావరణం అనువుగానే వున్నది.

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

టిల్లీసుర్ సూయెల్లీ సువద్ద జర్మను కవచదళాలుకూడా విస్తారంగా పాల్గొంటున్నవి. దక్షిణ నైరుతి దిశలనున్న ప్రాంతాలు ఇప్పటికీ మిత్రసేనల అధికారంకిందనే వున్నవి. సెర్సీ అరణ్యాన్ని జర్మనులు పెద్ద మందుగుండు గిడ్డంగిగా మార్చివేసినారు.

కారెంటాన్ పతనవార్త ధృవపడలేదు

కారెంటాన్‌నుంచి జర్మనుసేనలు ఖాళీ చేసిన వనేవార్త మిత్రరాజ్య "సుప్రీమ్" కార్యాలయంలో ధృవపడడంలేదు పశ్చిమదిశనుంచి పురోగమిస్తున్న అమెరికనుసేనలు పట్టణానికి పార్శ్వభంగ ప్రమాదాన్ని తెచ్చిపెడుతున్నవి. కారెంటాన్ పట్టణ రాకపోకల కార్యాలను తెగనరకాలని మిత్రసేనలయత్నం. కారెంటాన్ పతనవార్త ధృవపడినట్లయితే, ఫ్రెంచ్ ద్వీపకల్పంలో ఫోర్ రుండ్‌స్టెడ్ సేనలకు పెద్ద దెబ్బ అనే చెప్పవలసివుంటుంది.

కారెంటానునుంచి జర్మనుసేనలు ఖాళీ చేసిన వని జర్మనురేడియో ప్రకటించింది కారెంటాను పరిసరాలతో పోరాటం సాగించాలనే ఉద్దేశంలో జర్మనులు ఆ పట్టణంనుంచి ఖాళీచేశారట. మిత్రరాజ్యనాకా "ఫిరంగుల కాల్పులు" తక్కువగా వున్న ప్రాంతంలో పోరాడాలని జర్మనుల ఉద్దేశమైనట్లుకూడా ఇదే రేడియో ప్రకటన తెలుపుతున్నది.

రెండు అమెరికను పైకినివహాలు ఇసిగ్నీకి పైరు తిదినంచీ, సెయింట్ ఎగ్లీ నీరు ఆగ్నేయదిశనుంచీ కారెంటాన్ పైకి పురోగమిస్తున్నవి.

సెయింట్ వాన్ట్‌వద్ద

సెయింట్‌వాన్ట్ ప్రాంతంలో నిన్న మధ్యాహ్నం నౌకలద్వారా మరికొన్ని మిత్రసేనలు దిగినవని జర్మను వార్తాసంస్థ ప్రకటన. ఇది ఫ్రెంచ్‌బర్గకు 15 మైళ్ళ తూర్పుగా వున్నది.

కారెంటాన్ మిత్రవశం కాలేదు

మిత్రరాజ్య "సుప్రీమ్" కార్యాలయంనుంచి రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

ఫ్రెంచ్‌బర్గ ద్వీపకల్ప ఉత్తరభాగంలో వున్న జర్మను రక్షణస్థానాలపై బ్రిటిషు అమెరికను యుద్ధనౌకలు కాల్పులు జరిపినవి. టెక్సాస్, నెవేడా, క్వెన్సీ, టస్కాలూసా నౌకలు అమెరికనులవి. ఐదవది బ్రిటిషు యుద్ధనౌక. దీనిపేరు "వార్‌స్పైట్" ఫ్రెంచ్‌బర్గకు 13 మైళ్ల దూరంలోకి అమెరికను గస్తీదళాలు చేరినట్లు కడపటివార్తలు తెలుపుతున్నవి.

ఇసిగ్నీకీ, కారెంటానకూ మధ్య పరిస్థితి అగోచరంగానే వున్నది.

కారెంటాను ఇంకా మిత్రసేనలవశం కాలేదని "సుప్రీమ్" కార్యాలయంలో తెలియపరచింది. అమెరికనుసేనలు పట్టణానికి దక్షిణంగా దాదాపు 10 మైళ్ల దూరంలో వున్నారనీ, జర్మను పారాషూట్ సైనికులు ఘోర ప్రతిఘటనను సాగిస్తున్నారనీ కారెంటాను రంగంనుంచి వచ్చిన కడపటి వార్తలు తెలియజేసినవి.

వాతావరణ పరిస్థితి ఇప్పుడు గుడ్డిలో మెల్లగా మిత్రసేనలకే అనుకూలంగా వున్నదనే చెప్పవచ్చు. మిత్ర విమానదళాలు ఇప్పుడు శత్రు విమానబలాల ప్రతిఘటనకు ఎక్కువగానే ఎదుర్కొంటున్నది. టీవ్ హెడ్డును ఏర్పాటు చేసుకోవడమె ప్రధాన కర్తవ్యం అనే దశను మిత్రసేనలు ఇప్పుడు దాటినవని చెప్పవచ్చు. మిత్రసేనలు దిగిన సముద్ర ప్రాంతాలన్నిటిలో శత్రుశేషం లేకుండా చేశామని చెప్పడానికి వీల్లేదు. జర్మను ఫిరంగులు ఇప్పటికీ కాల్పులు సాగిస్తూనే వున్నది. ఈ శత్రు ఫిరంగి కాల్పుల మిత్రయుద్ధనౌకలు ఎదురు కాల్పులు సాగిస్తున్నవి. శత్రుసేనను మిత్రసేనలను సముద్రంలోకి తోసివేయు గలవని అనుకోడానికి ఇప్పుడేమీ అవకాశాలు కనిపించడం లేదు. అట్టి ప్రమాదం తొలగిపోయిందనే చెప్పవచ్చు.

జర్మన్ విమాన తీవ్ర ప్రతిఘటన

యూరోపు దండయాత్ర ప్రారంభమైన మిమ్మటి నేడవదినం జర్మనువిమానాలు చేసినంత తీవ్ర ప్రతిఘటన ఇంతవర కెప్పుడూ జరుగలేదు.

కోస్తా ప్రాంతములో జర్మనులు నిర్మించిన దుర్గశేషములక్కడ ఫోటోలన్నింటిని గత రెండున్నరసంవత్సరములలో మనవేను రకు వాలు ఫోటోలు తీసి యున్నవి. లక్షలకొలది ఫోటోలు తీయబడెను. పాస్‌డికెలైపై మొదటకొని ఫ్రెంచ్‌బర్గవరకు కోస్తాదుర్గ నిర్మాణముల ఫోటోలన్నియు తీసికోబడెను. ఏ ప్రాంతంలో ఫోటోలుతీసినో ఆ ప్రాంతపు ఫోటోలనే తిరిగి మరుసటి మాసంకూడా తీయవచ్చును. మా పానికి రెండుసార్లు చూచినకూడా ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలుతీసారు. ఈ ఫోటోలనుట్టి చాలా వివరంగా మాపులు తయారుచేయబడెను.

గాంధిజీ

భారతసమస్యగూర్చి సంప్రతింపులు

(స్వకీయవిలేఖరి)

బొంబాయి, జూను 13:

బొంబాయిలో ఒక నెల్లాళ్లు వుండటం వల్ల తన ఆరోగ్యం బాగా కుదుటబడిందని మహాత్ముని మంచి సంతృప్తికలిగింది. బయటనున్న కాంగ్రెసునాయకులతోనూ, మితవాదులతోనూ, ముస్లిం లీగు వారితోనూ, జాతీయ క్రైస్తవులతోనూ, కాంగ్రెసేతర ముస్లింలతోనూ కూలంకషంగా చర్చించి అందరి అభిప్రాయాలు సాకల్యంగా తెలుసుకొన్నాడు. సర్ పి. పి. రామస్వామిఅయ్యరు (మాజీకాంగ్రెసు కార్యదర్శి-తిరువాంకూరు దివాను) గారు కూడా తమ అభిప్రాయాలను ఒక మిత్రునిద్వారా మహాత్మునికి తెలియజేశారట. ఇకముం దదుకు ఎప్పుడు ఏవిధంగా వెయ్యటమా అనేదే నిర్ణయించుకోవలసివుంది అయితే ఆయనకు అత్యంతము అనుగుణమైనవులు, మిత్రులునగు అజాద్, నెహ్రూలు లేని వెలితి బాధ అడుగడుగునకు ఆయనకు కనిపిస్తోంది. పంచ్‌గని చల్లని వాతావరణంలో కొన్నాళ్ళువుండి గడిపితే ఆరోగ్యం పూర్తిగా చక్కబడుతుందని ఆశిస్తున్నాడు. ఆయనేగాక అందరూగూడా పరిపూర్ణ ఆయుర్దాయం కలిగి జీవించాలని ఆయన అభిలాషగదా! ఆయన ఆరోగ్యం సరి అవుతుందని ఆశేగాక దేశశ్రేయానికి అనువైన నిర్ణయం కూడా అక్కడే చెయ్యగలుగుతా ననేధీమాతో వున్నాడు. ఐక్య భారతవర్షంలో పరిపూర్ణవిశ్వాసం కలవాడవటంవల్ల దేశాన్ని ఖండతుండాలుగా చెయ్యాలనే వారితో చర్చించి ప్రయోజనం లేదని తెలుసుకున్నాడు. అందువల్లనే పాకిస్థాన్‌కు సముఖ ప్రచారం చేసిన మాజీముంత్రిని ఇంకా కలుసుకోలేదే అని ఇసుమంతైనా విచారపడలేదని పుకారు వినబడుతోంది. ఏకీభావం పూనియుంటే ఏదైనా సాధించగలమనీ, లేకపోతే భగ్నమై పోతామనీ ఆయన కృతనిశ్చయం. శేషము కల్పితమగు విభేదముల నేర్పరచుటకై లేవనెత్తిన ఉద్యమాలే తప్ప, దేశంలో నిజంగా ఎల్లాంటి చీలికలూ లేవని స్థిరంగా నమ్మాడు.

కళాక్షేత్ర

(శ్రీమతి రుక్మిణీదేవి నిర్వహణము క్రింద)

సంగీత శిరోమణికోర్సు

(మద్రాసు యూనివర్సిటీ)

జరుపుటకు అధ్రూవుకాబడిన మొదటి సంస్థ.

ప్రిన్సిపాల్: సంగీత కళానిధి

టైగర్ కే. వరదాచారియర్

ఈమేడు నేర్పునవి: గాత్రము అండ్ ఫిడేలు.

మొదటిటెరం ప్రారంభము 1944 జులై 3

ఎరవాద్యములు, కచేరి, గాత్ర సంగీతము, జంత్రిగాత్రము, డ్రమెటిక్ ఆర్ట్సు, పెయింటింగు లలో మామూలు కోర్సులు.

ఆదర్శనీయమైన పరిసర వాతావరణము. ప్రాస్పెక్టస్ కిరు, హాస్టల్ యేర్పాటులకు బిషెంట్ ఇయస్ఫాలర్ సూచనలు అనుసరింపనగు.

పనుటి నిర్వాహకులు రామపోడు వసతులు.

వివరములకు: 8 అణాలతో దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొన వచ్చును.

మేనేజరు, కళాక్షేత్ర,

అడయార్, మద్రాసు.

మీబిడ్డ జబ్బుగానుండి అవస్థపడుచున్న యెడల బి. సి. పి. డబ్లియు.

గ్రైప్ మిక్చర్

దివ్యంగా పనిచేయును.

అజీర్ణము, పిత్తము, బంకవిరేచనములు, పండ్లువచ్చుకాలమున సాధారణముగ కలుగు జబ్బులు వగయిరా లన్నిటిని కుదుర్చును.

BENGAL CHEMICAL.

Calcutta :: Bombay.

ఏజెంట్లు: ఎన్. దేశాయి గౌండర్ & కో, 41, బందరు వీధి, మద్రాసు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

కేలంగి. శ్రీపసుపులేటి నారాయణరావు గారు (9 సంవత్సరాలు కేలంగి పంచాయతీ బోర్డు అధ్యక్షులు) సుమారు సంవత్సరము నుంచి వ్యాధిగ్రస్తులై ఈ 6 న పరమపదించారు.

నిమ్రోలు, 1, 2 అడ్డీలకు, కొద్దిగా వంటచెరుకువచ్చినది. అడ్డీలకు ప్రజలు గడబిడ తీసుకొనివెళ్లిరి. టన్ను కర్ర 60-0-0 చొప్పున విక్రయించుచున్నట్లు చెప్పిరి. రు1-0-0 కు. 1½ మణుగు చొప్పున అమ్మబడెను. యింకా సప్లయి సరిగా లేనందున కరువుగానే వున్నది.

సామ్లకోట. తూర్పు గోదావరిజిల్లా మిల్లు యజమానులసంఘ ప్రెసిడెంటుగారికిమద్రాసుగవర్నమెంటునిలుసప్లయి సుజాయింటు సెక్రటరీగారు, గ్రయిను పర్చేజింగు ఆఫీసరు మిల్సువారిపద్ద ఖరీదుచేసిన బియ్యమునకు రవాణా విషయములోను చేటుతగ్గింపు విషయములోను యీదినున ప్రకారం తెలియపరచినారు.

మిల్లు యజమానిఇచ్చిన మచ్చుబియ్యముతో సప్లయిచేసిన సరుకును బాగా పరీక్షించి బిలియావేసిన తరువాతనే (చెడ్డ సరుకు ఉన్నట్లు పరీక్షలో కనిపెట్టలేక పోయినను సరుకుచేసిన చోట చెడ్డసరుకు వున్నయెడల) రేటుకొంత తగ్గింపబడును. ప్రస్తుతం అమలు జరుగుచున్న చెక్కింగు విధానము ప్రకారం సప్లయి చేసిన సరుకు చేరవలసిన చోటుకు చేరేవరకు సప్లయిదారునియొక్క పూచీమీదనే పంపబడుచున్నది. ఇనస్పెక్టింగు ఆఫీసరుగారు సరుకు పరీక్షించునప్పుడు చెడ్డ సరుకు దొరికినప్పుడు అది ఎవరి సరుకో తెలుసుకొనుటకుగాను బస్తాలమీద మిల్లు బార్లచే నెంబర్లు మార్కుచేయింపబడుచున్నవి. అట్లు విడువల అయిన సరుకును పూర్తిగా పరీక్షించి, ఇచ్చిన మచ్చుసరుకు నాణ్యమునకు ఎంతవరకు లోటుగా నున్నదో స్థిరపరచిన పిమ్మట ఆవరవడిని రేటుకూడా తగ్గింపబడుచున్నది.

"కామ్రేడ్" వీరేశలింగం

శ్రీ దిగవల్లి వెంకటశివరావు

"ఆంధ్రరాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం"వారు 1944 మే 27 వ తేదీన వీరేశలింగవర్ధంతి సంచిక నొకదానిని ప్రకటించారు. ఇది బెజవాడలో ప్రజాశక్తి కార్యాలయంలో ముద్రించబడింది. ఇందులో వీరేశలింగంగారిని గురించీ, వారిరచనలనుగురించీ పలువురు వ్రాసిన పద్యగద్యాత్మక రచనలు ఇరవైయున్నాయి. వాటిని రచించినవారిలో కొద్దిమంది తప్ప మిగతా వారందరూ అభ్యుదయరచయితల సంఘ సభ్యులైన కామ్రేడ్ మిత్రులే.

వీరేశలింగం పంతులుగారి జీవితాన్ని గురించీ, వారిరచనలను గురించీ ఈ సంచికలో వ్రాయబడిన పాటలలోను ముఖ్యమైన వ్యాసాలలోనూ గల అంశాలను కలిపి చూస్తే యశఃకాయులైన రావుబహద్దూర్ కందుకూరి వీరేశలింగం పంతులుగారు కూడా ఒకసామ్యవాదియే కాబోలు ననిపిస్తుంది. ఈసంగతి ఇప్పటిదాకా మనకెవరూ చెప్పలేదే! ఎంత పొరపాటు పడ్డాము అయనను గురించి అనే భ్రమ కలుగుతుంది. ఈసంచికలో అనేకచోట్ల వీరేశలింగంగారు కామ్రేడ్ వేషంలో కనబడతారు. ఇది ఈసంచికయొక్క విలక్షణమైన విశేషం. ఈసంచిక యిలాగ తయారు కావడానికి కారణాలు లేకపోలేదు. చాలా వున్నాయి. ముఖ్యమైన కారణం ఈసంచికను ప్రకటించిన సంఘం వారు పైకి ఆపేరు పెట్టుకున్నా నిజానికి కమ్యూనిస్టులైన సామ్యవాదులై యుండడము, వీరేశలింగంగారిని తమ ప్రచారం కోసం వినియోగించదలచడమూను.

పూర్వం సోవియట్టులమని చాటుగా మాటుగా తిరిగే కమ్యూనిస్టులంతా ఇప్పుడు రష్యాదేశం ఇంగ్లాండుతో కలిసి జర్మనీతో చేసే యుద్ధానికి మద్దతు చేస్తూ వున్నందుకల్ల బ్రిటీషు సామ్రాజ్య ప్రభుత్వంవారి దయకు పాత్రులై నిర్భయంగా తలయెత్తుకుని తమ సామ్యవాద సిద్ధాంతాలను ప్రచారం చేయగలగుతున్నారు.

వీరి ముఖ్యోద్దేశ్యం రష్యాదేశపు సామ్యవాదులు ఆదేశంలో నిర్మించిన రాజకీయార్థిక సాంఘిక వ్యవస్థను యావత్తూ తు. చ. తప్పకుండా ఇక్కడ మనదేశంలోకూడా ప్రవేశపెట్టాలనే. అని మన కెంతవరకూ తగివుంటాయి ఎంతవరకూ వుపయోగిస్తాయి అనే ఆలోచన వీరికి లేనే లేదు. రష్యాదేశపు పరిస్థితులకూ మనదేశ పరిస్థితులకూ గల తారతమ్యాలను గురించి వీరు ఆలోచించరు.

అసలు రష్యాదేశంలోనే అనేక కారణాలవల్ల అక్కడి రాజకీయార్థిక సంఘ వ్యవస్థలు విపరీతపరిణామం జెంది సామ్యవాద యొక్క ప్రధానోద్దేశ్యాలకు విరుద్ధములైన పరిస్థితులు దాపురించినసంగతిని వీరు గమనించరు. సోవియటు రష్యాలో వ్యవసాయపరిశ్రమలు అభివృద్ధి జెంది దేశం సుభిక్షంగా నున్నా ప్రజలలో అక్షరాస్యత హెచ్చినా ఇటీవల మళ్ళీ దేశప్రజలలో తారతమ్యాలు తరగతులూ తలయెత్తినసంగతి, సర్వసమానసంఘ సామ్యప్రభుత్వ విధానము బలమైన అధికారవర్గము చేతులలో జడయంత్రముగా పరిణమించినసంగతి, కేవలము రష్యా జనసామాన్యమునకేగాక ప్రపంచములోని కష్టజీవులందరి క్షేమలాభాలకోసమూ పాటుపడడానికి కంకణము గట్టుకొన్న లోక పరిత్రాణదీక్షను విరమించి రష్యాజాతీయ క్షేమలాభమే ప్రధానముగా ఒకవిధమైన సామ్రాజ్యనీతి నవలంబించిన సంగతి మన సామ్యవాదులు గ్రహించడంలేదు. బ్రిటీషు సామ్రాజ్యరాజ్యనీతిజ్ఞులు భారతదేశ దాస్యశృంఖలాలను మరింత గట్టిచేసి జనసామాన్యాన్ని అణచియుంచి బాధిస్తూ వుండగా రష్యావారు చూస్తూ వూరుకున్నారు. పైగా అంతర్జాతీయ సామ్యవాద సమ్మేళనకే నీళ్లు త్రోడినారు. రష్యావారి దృక్పథంలో ఇంతమార్పు కలిగినా మన దేశపు సామ్యవాదులు మాత్రము రష్యా నామస్మరణతో పొద్దుపుచ్చుచూ పూర్వపు సామ్యవాద కల్పనాన్ననుసరించి కమ్యూనిస్టు క్రతాన్ని యథాక్రమంగా ఆచరిస్తూ సమయము వచ్చినప్పుడు పూర్ణాహుతిని సమర్పించడానికి సంసిద్ధులై కూర్చున్నారు.

ఇప్పుడు జరుగుతూవున్న యుద్ధము సర్వసమాన సంఘ స్వామ్యరక్షణకోసం జరుగుతూ వున్న ప్రజాయుద్ధమనిన్నీ ఇప్పుడు భారతదేశ స్వాతంత్ర్యంమీద తలపెట్టకుండా బ్రిటీషు సామ్రాజ్యానికి సహాయం చెయ్యాలనిన్నీ మన కమ్యూనిస్టులు ప్రచారంచేస్తున్నారు. ఈ సామ్యవాదుల సిద్ధాంతాలూ వీరి పథనాలూ ప్రజల కంతగా రుచించనందువల్ల ప్రజలలో వీరికి పలుకుబడి కలగడంలేదు. అందువల్ల తమ పలుకుబడిని బలపరచుకోవడానికి వీరు సామదానభేదదండోపాయాలను ప్రయోగించి ప్రచ్ఛన్నంగా ప్రచారం చెయ్యవలసి వచ్చింది. ఈ వుద్దేశ్యంతో వీరనేకవేషాలు వేస్తారు. ఒకమాటు దేశభక్తిమంత్రం జపిస్తారు. ఇంకొకమాటు దీనజనోద్ధరణమంత్రం జపిస్తారు. ప్రజల దృష్టిలో మనవారికి కాంగ్రెసు మీద గాంధీమహాత్ముడి పైన గడుపుతూ వుంటారు. తమ వుద్దేశ్యాలకూ కాంగ్రెసు వుద్దేశ్యాలకూ భేదమే లేదంటారు. తాముకూడా కాంగ్రెసు నిర్ణయించిన కార్యక్రమాన్నే సాధిస్తామంటారు.

ఎన్ని వేషాలు వేసినా వీరు తమ అసలు వుద్దేశ్యాలను ఏమరక వాటిని ప్రచారంచేస్తూనే వుంటారు. అందుకోసం వీరు సొమ్ము సంపాదించి చాలామందికి డబ్బిచ్చి ప్రచారం చేయిస్తారు జీతబత్తెము లిచ్చి ప్రచారకులచేత బుర్రకథలు చెప్పిస్తారు, ఉత్సవాలు చేయిస్తారు, సంఘాలు స్థాపిస్తారు, సభలు చేస్తారు. దేశంలోవున్న వివిధ సంఘాలలో ప్రవేశించి ప్రచారం చేయిస్తారు. మీకూ మాకూ అభిప్రాయ భేదాలులేని విషయాలలో మీరూ మేమూ కలిసి యెందుకు పనిచేయకూడదు అనే బుజ్జగింపు మాటలతో కాంగ్రెసు వారులనూ ఇతరులనూ చేరదియ్యడానికి ప్రయత్నిస్తారు. ఏదో విధంగా కాంగ్రెసువారిని తమ కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేసి ప్రజలలో పలుకుబడి సంపాదించాలని వీరి యూహ. ఇటీవల బెజవాడలో జరిగిన కిసానుసభలో వీరు కాంగ్రెసు నాయకులను ఆకర్షించడానికి ప్రయత్నించారు. బులుసు సాంబమూర్తిగారు ఆ సభకు పోయి వారి బుట్టిపింపులకు మోసపోయి సభలో మాట్లాడారు. తరువాత తమచర్య సమర్థించుకో చూచినా లాభంలేక పోయింది చూశారా? మహర్షిగారు మా యుద్యమాన్ని ఆశీర్వదించారు! అని కామ్రేడులు ప్రచారం చేస్తున్నారు.

మన కమ్యూనిస్టులు: కాంగ్రెసునాయకులను విడిపించమని కేకలు వెయ్యడమూ, మహజరులు సంతకాలు చేయిస్తూ తిరగడమూ దీనివల్ల ప్రయోజనంలేదని బాగా తెలిసివుండీకూడా పూర్వం మితవాదు లవలంబించిన కార్యక్రమాలప్రకారం ఆందోళనచేస్తూవుండడముయొక్క ముఖ్యోద్దేశ్యం కాంగ్రెసులాగనే తాముకూడా ప్రజాసేవ చేస్తున్నామని చెప్పడానికే మన కమ్యూనిస్టులు ప్రజలలో ఏగోవిధంగా పలుకుబడి సంపాదించాలనీ ప్రజల నాకర్షించడానికనీ అనేకవిధాలుగా ప్రచారం చేస్తున్నారు, అనేక రూపాలలో ప్రచారం చేస్తున్నారు. ఇందుకోసం వారనేక ప్రజాసంస్థలలో ప్రవేశిస్తున్నారు. అనేక ప్రజాసంఘాలను స్థాపించి సభలు, తీర్మానాలు చేస్తూ కొంత గడబిడ చేస్తున్నారు. వారు స్థాపించిన ఆహారకమిటీలనే సంఘాలు ఇలాంటివే సోవియట్ రష్యాను గూర్చిన నిజస్థితిని గురించి ప్రచారం చెయ్యడానికని చెపుతూ ఫ్రెండ్స్ ఆఫ్ ది సోవియటు యూనియను అనే రష్యా దేశాభిమానుల సంఘాలను స్థాపించారు. ఇప్పుడు మన వీరేశలింగ వర్ధంతి సంచికను ప్రకటించిన అభ్యుదయ రచయితల సంఘం కూడా ఇలాగ సామ్యవాద ప్రచారం కోసం స్థాపించబడిన సంఘాలలో ఒకటే మనదేశంలో సాహిత్యానికీ ప్రజాజీవనానికీ సంబంధం లేకుండాపోయిందనీన్నీ, ఈరెంటికీ అనుసంధానం చేసి ప్రజల అభ్యుదయానికి తోడ్పడడం ఈ సంఘముయొక్క ఉద్దేశ్యమనిన్నీ మన సామ్యవాదిమిత్రులంటారుగాని అసలు వుద్దేశ్యంమాత్రం సామ్యవాద ప్రచారాన్ని జరిగించడమే. పూర్వపు గ్రంథములను విమర్శించడము, అవి ప్రజాజీవితానికి సన్నిహితంగా లేవని చెప్పడమూ తమదృష్టిలో ప్రజల అభ్యుదయానికి తోడ్పడగలవని తోచిన గ్రంథాలను గురించి ప్రచారము చెయ్యడము, అలాంటి కొత్త గ్రంథాలను రచింపజేయడమూ వీరి వుద్దేశ్యాలు. ఈ సందర్భంలో కిందటి సంవత్సరంలో వీరు బెజవాడలో కొన్ని సభలు చేశారు. మొదటిసభలో శ్రీ తాపీ ధర్మారావుగారు మాట్లాడుతూ పూర్వగ్రంథకర్తలనుముఖ్యంగా బ్రాహ్మణులనూ దూషించారు. ఇది చాలామందికి ఆశ్చర్యం కలిగించింది. ఆ సభలో మన సామ్యవాద సంఘ సభ్యులు చేసిన ఉపన్యాసాలవల్ల వాని నిజోద్దేశ్యాలు కొంతవరకు వెల్లడియైనవి. ఇది సంహారక్రియ. ఇక వీరి నిర్మాణ కార్యక్రమం చూద్దాము. వీరి వుద్దేశ్యం ప్రకారం ప్రజల అభ్యుదయానికి తోడ్పడే రాజకీయ సాహిత్యం ప్రస్తుతము ప్రజాశక్తి కార్యాలయమువారు ప్రకటించిన సామ్యవాద ప్రచురణలూ ఇంకా మరికొందరు రచించిన రష్యాదేశపుసాహిత్యమూను. ఇతర సాహిత్యంలో వీరికి మనకు నచ్చినవి పూర్వాచారాలను, నీతి మత ధర్మాలను ధిక్కరించి, స్వేచ్ఛను స్వాతంత్ర్యమును స్వచ్ఛంద ప్రణయమును బోధించే కొన్ని గ్రంథాలు ముఖ్యంగా గుడిపాటి వెంకటచలంగారు ముద్దుకృష్ణగారు రచించినవీ నవ్యసాహిత్య పద్ధతులలోని కొందరు కవులు రచించినవీ. ఇవే ప్రజాజీవనానికి సన్నిహితంగా నున్నవని వీరి ఊహ ఇలాంటివి ఇంకా రచించాలని వీరి ఉద్దేశ్యం. ఈ సందర్భంలో మన కమ్యూనిస్టు మిత్రులకొక కొత్తసంగతి కనబడింది. యుద్ధప్రచారమును చేస్తూవున్న నేషనల్ వార్ ఫ్రంట్ నాయకులు, గాంధీగారి రచనలలోనుంచీ, జవహర్‌లాల్ నెహ్రూగారి గ్రంథాలలోనుంచీ, రవీంద్రనాథ ఠాగూరు రచనలలోనుంచి కొన్ని వాక్యాలను తీసి ప్రచారం చేస్తూవున్నట్లే మన సాహిత్యం

100 సం॥ నాటి మహావృక్షము

కడప:- సుమారు ఒక వంద సం॥ సమైగ వయస్సుగలిగి గొప్ప ఆకారమును, విశాలమైన నీడను ఒసగుచూ మునిసిపల్ ఆఫీసు ఆవరణములో వుండు ఒక చింత చెట్టు కొట్టివేయబడియు ననువిషయమై కడప మునిసిపల్ సంఘసమావేశములో దీర్ఘమైన చర్చజరిగెను. రావుసాహెబు పి. శేషయ్యశ్రేష్ఠిగారు అధ్యక్షత వహించిరి. శ్రీ డి. రామసుబ్బారెడ్డి ఎం. ఎల్. సి. గారు ఆ తీర్మానమును తీవ్రముగా యెదిరించుచూ, 110° ఉష్ణముండు కడప పట్టణములో గొప్పగొప్ప వృక్షముల యొక్క నీడయే ముఖ్యము గాని, కనులకు ఆనందము నొసగూర్చు పార్కులు అంత ముఖ్యము గావని చెప్పిరి. డా॥ జాన్ మోసస్ గారు వారివాదమును బలపరచిరి.

ఆ చెట్టును కొట్టకూడదను తీర్మానము అంగీకరింపబడెను.

అమలాపురం: స్థానిక పోలీసు కానిస్టేబులు ఒకడు ఈ 4 వ తేదీ రాత్రి పొరానంచి పారిపోయి, అతని ఉంపుడుకత్తెయింటికి అర్ధరాత్రివేళ వెళ్లి లేపెననియు ఆమెయు, ఆమె తల్లియు రాగా, యిద్దరిని తుపాకీతో పేల్చితాను బైటికి వచ్చి పేల్చికొని చచ్చిపోయెననియు తెలియుచున్నది. నాగరత్నము (ఆ యుంపుడుకత్తె) తిప్పించుకొనెను. కాని తల్లి మరునాడు హాస్పిటలులో మృతినొందెను.

—

చిత్తూరు కో-ఆపరేటివ్ స్టోర్సు వారు చిత్తూరుజిల్లాలో వుండు రేషనింగు ప్రదేశములకు బియ్యము సప్లయి చేయుచున్నారు. వారు తగినంత త్వరలో సప్లయి చేయుచుండుట లేదనియు చెప్పుట మరొక కారణము.

లో తమకుపయోగించగలభాగాలను తీసి సామ్యవాద ప్రచారంకోసం ఉపయోగించవచ్చుననే ఆలోచన మనవారికి గోచరమైంది. అంతట మన అభ్యుదయ రచయితలు ఇలాంటి రచనలకోసం వెతికి చూశారు. వెతకగా వీరేశలింగం పంతులుగారు దొరికారు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

నోటీసు

రేణిగుంట స్టేషన్‌లోని ఇండియన్ రిఫ్రెషింగు రూములు యింతటి నుండి ప్రజల ఉపయోగార్థమై లభించవని యింగుమూలమున యావన్మందికి తెలియపరచనైనవి.

ఇత్తడి సామానులు

కాంత యిండస్ట్రీస్ & సైంటిఫిక్ యిన్‌స్ట్రుమెంట్సు ట్రేడింగ్ కంపెనీ,

(నెం. 3, పెయల్‌వాల్ స్ట్రీట్, ట్రిప్లికేన్, మదరాసు.)

కుంభకోణము, తిరువల్వేలి, తదితర నగరము యిత్తడిసామానుల మాన్యుఫాక్చరర్లు మరియు స్టాకిస్టులుసై యున్నారు. సామానులన్నియు శ్రేష్ఠమైన లోహముతో చేయబడినవి. భోజకు, చిల్లరవర్తకులకు దివ్యమైన తరుణము.

కోరినవారికి ధరలు తెలుపబడును. * సంతృప్తికి గ్యారంటీ యివ్వబడును.

ఒకసారి ఆర్డరు యిచ్చి చూడుడు.

వసంత కుసుమాకరం

వెల తులం 1 కి రు. 18-0-0

ఇది ఆయుర్వేద ఔషధములలో ప్రసిద్ధికెక్కిన ప్రముఖ రసాయనము. ఇందు శాస్త్రోక్తముగా తయారైన స్వర్ణము, ముక్యము, పగడము, అభ్రకము, రజతము మొదలగు సుప్రసిద్ధ ధన్మములు, కస్తూరి చేరియున్నవి. పలువిధములగు పుష్ప రసములతో శాస్త్రోక్తముగా మర్దన కాబడినది.

ఇది ఇరువది మేహములను (Diabeties etc) పురాతన, నూతన ఖగరోగములను, మధ్యరక్తములో వచ్చిన పవుంసకత్వమును, శుక్లనష్టమును అనేకములగు సుఖ వ్యాధులను పోగొట్టును.

క్షయ, పాండుపు, స్త్రీల కుసుమవ్యాధులను పోగొట్టును. దీని సేవనచే మంచి శుక్ర వృద్ధి, శరీర పుష్టి, యౌవన సౌందర్యముకల్గి శరీరము వజ్రతుల్యమగును.

ధన్వంతరీ ఔషధాలయం, కాకినాడ.

245 రకముల ఆయుర్వేద ఔషధములు లభించును.

GLUCONATE-D.

గ్లుకోనేట్ - డి.

విటమిన్ డి కలిగియున్న కాల్షియం

గ్లుకోనేట్ రుచిగల చాకొలెట్ బిళ్లలుగా తయారుచేయబడినవి. కాల్షియం తక్కువగా నున్నప్పుడు వాడవచ్చును. గర్భిణి స్త్రీలకు, పసిపిల్లలకు పాలిచ్చుతల్లులకు, ఎముకపుష్టి ఏర్పడుటకు పిల్లలకు ఉపయోగింపవచ్చును.

ఐ. టి. యల్. ప్రాడక్టు.

గవర్నమెంటు ఇండస్ట్రియల్ అండ్ టెస్టింగు లేబరేటరీ,

మల్లేశ్వరం పోస్టు, — — — బెంగుళూరు.

మదరాసు రాజధానికి ఏజంట్లు:

బెస్టు అండ్ కంపెనీ, లిమిటెడ్.

తపాలాపెట్టె నెం. 68, మదరాసు.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగావర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు పేరుబడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



పి.ఎస్.జి. వైసులు

చిరకాలము తృప్తికరముగా పని చేయునట్లు తయారుచేయబడినవి. నాణ్యమైనరకము. తక్కువ ఖరీదు.

ధరలకు వ్రాసి తెలిసికొనుడు.

పి.ఎస్.జి. అండ్ సన్సు ఛారిటీ యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్,

పీలమేడు - కోయంబత్తూరు.

యుద్ధానంతరము మీ జీవితవిధానము నిర్ణయించుకొనుటకు యిదే తరుణము

★

"దేశము నందలి యువకప్రపంచము భావిసంతతికి ధర్మకర్తలు"

... డిస్రేలి

దేశచరిత్రలో యిదివర కెన్నడూ లేని మంచి అవకాశములు నేటి యువకప్రపంచమునకు హస్తగతమై యున్నవి. "అక్కరలేని ప్రజాశక్తి" యనిగాని "దుర్భటమైన నిరుద్యోగసమస్య" యనిగాని అనుకొనుటకు వీలులేదు. ఏదో పనిలో చేరి ఆపని చేయవలెను. అదిన్నీ అతిశీఘ్రముగా. ప్రపంచాధిపత్యమును గోరి సర్వస్వమును నొడ్డిన కిరాతులగు శత్రువులను నిర్మూలించవలెను. అదిన్నీ శీఘ్రముగా. అది సామాన్యమైనపనికాదు.

శక్తిగల ప్రతివారు రంగములో దూకి పనిచేయవలెను. మన సేనానాయకులు, సైనికులు, టెక్నీషియనులు ఉత్తమ కౌశల్యమువల్లనే జయము చేకూరగలదు. తగినంత కౌశల్యము సంపాదించుటకు, యుద్ధరంగములోని వారున్ను, తదితరచోట్ల పనిచేయువారున్ను ఏకముగా తర్ఫీదు పొందవలసి యున్నది. నేడు యిండియాలో అటువంటి తర్ఫీదుకుచక్కని అవకాశములు కలవు. రాయల్ ఇండియన్ నేవీ, ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్సులలో టెక్నికల్ ట్రెయినింగు పొందుటకు యువకులు వెంటనే కావలసియున్నారు. ఇచ్చిన ట్రెయినింగు ప్రపంచములో ఏచోట యొసంగిన ట్రెయినింగుకుగూడ తీసిపోదని ఘంటాపథముగ చెప్పవచ్చును. పనిచేయగోరువారికి అత్యంతశీఘ్రముగా ట్రెయినింగు యిచ్చి వారిని మిక్కిలి సమర్థులుగాచేయుటయే ముఖ్యోద్దేశ్యము. ఈయుద్దేశ్యము నిరాటంకముగా నెరవేరుటకుగాను, ట్రెయినింగుపొందు వారి కుటుంబపు యిబ్బందులన్నియు సాధ్యమైనంతవరకు తీర్చబడును. ట్రెయినింగుపొందుకాలములో గూడ టెక్నిషియను లందరికి, మంచి జీతమున్ను ఉచితముగా భోజనము, దుస్తులు, నివాసవసతియున్ను యొసంగబడును.

యుద్ధములో గెలిచిన తరువాత యిండియాలోని సర్విసు ట్రెయిన్డు టెక్నిషియనులు పౌరసంబంధమైన పరిశ్రమలలో మిక్కిలి ప్రముఖపాత్ర వహించెదరు. అయితే ఒక గొప్ప అర్హత వారియొద్ద కనబడును. అది కౌశల్యము. భారత పరిశ్రమాభివృద్ధికి నేర్పరులై యుండి ఇండియా సౌభాగ్య వికాసమునకు కుశలులై, వారియొక్కయు వారి దేశముయొక్కయు ఐశ్వర్యాభివృద్ధికి ప్రావీణ్యము గలిగినవారై యుందురు...పూర్తి వివరములు సమీపమున గల

రిక్రూటింగు ఆఫీసునుండిగాని టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసునుండిగాని తెలిసికొనవచ్చును

A.44A 735

నవయౌవనము

ధాతుపుష్టి, కామశక్తి రమణవిలాసిని యుక్తస్త్రీసమందు పర్యుషుడు వృద్ధిపరచి ఎల్లరకును దాంపత్యజీవితానందం కల్గించును. ఉపయోగం. 1. మదనమంజరీఫార్ములా, 184, సైదాపేటారు, మద్రాసు.

ఏలూరు:—రాయల్ మెడికల్ స్టోర్సు.
రాజమండ్రి: ఈశ్వరరావు అండ్ కం., మెయిన్‌రోడ్డు.
పాలకొల్లు:—రాంకో ట్రేడింగ్ కంపెని.
తణుకొండ:—నేటివు డ్రగ్స్, పాలకొల్లారు.
బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్లిలజారు.
తిరుపతి:—త్రివింగ్ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్
ఉరవకొండ:—గట్టు నారాయణప్ప అండ్ సన్సు.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెస్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి. ఇది హాని చేయదు.

"వెస్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెస్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు. 8(2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

కేరళ వేపసబ్బు

ఔషధ సంబంధమయిన టాయిలెట్ సబ్బు.

వేపనూనె యొక్క ముఖ్యగుణాలు గలిగి ప్రశస్తమైన వివిధ వస్తువులతో తయారుచేయబడినది

చర్మమునకు సుప్రసిద్ధమైన టానికు.

KERALA SOAP INSTITUTE.
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్,
కాలికట్.

K. S. 1-1.

నల్లచర్మాన్ని అందపర్చుటకు శాస్త్రీయప్రక్రియ

"ఫ్లోరోజోన్"సహాయంతో, అందరు చూచిమెచ్చుకొనే ముగ్ధులొలుకు ముఖారవిందాన్ని పొందవచ్చును. ఇది మురికిని పోగొట్టబానికి శాస్త్రీయంగా తయారుచేయబడ్డది. అనేక సంవత్సరాల పరిశోధనా ఫలితం. ఇందులో ఓజోన్, అమ్మోనిక్సిన్ ద్రవ్యాలు కలిసినవి. ఇవి చర్మములోనికి చొచ్చుకొనిపోయి అచట చర్మవర్ణములకు ఆధార భూతములైన రంధ్రములపై పనిచేయును. "ఫ్లోరోజోన్" చర్మమును పోషించి, మొటిమలు, మచ్చలు మొదలైన వాటిని పారద్రోలును. దాన్ని వాడటం చాల సులభం. ఏమీ హాని చేయదు. ఒక సీసాతెచ్చి వాడుకుంటే, త్వరలోనే మీ శరీర మార్పుకు మీరే ఆశ్చర్యపోతారు. పూర్తిమోతాదు ఒక సీసా రు 4/-. "ఫ్లోరోజోన్" యిపుడు నవసేతంగా కూడ దొరుకుతుంది. బుడ్డి రు.5/4.

FLORY LTD.,
P. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు:—
సౌత్ ఇండియా ఏజన్సీలు:
117, ఆర్మీనియన్ వీధి,
మద్రాసు.







పశ్చిమ యూరప్‌లో మిత్రదండయాత్రను ప్రతిఘటింప జర్మనులు నిర్మించిన "అట్లాంటిక్ రక్షణ శ్రేణి"

అట్లాంటిక్ రక్షణశ్రేణినిగూర్చి రాయిటరు ప్రత్యేక విలేఖరి ఇట్లు వ్రాయుచున్నాడు: ఆక్రమిత ఐరోపాఖండపు అట్లాంటిక్ కోస్తా ప్రాంతమును సంరక్షించుటకై జర్మనులు నిర్మించిన రక్షణశ్రేణి మిథ్యయని పరిగణించుటకు ఎంతమాత్రము వీలులేదు. ఈ రక్షణశ్రేణి అగ్నిపర్వతముల దుర్భేద్యమైనదని చెప్పవలెను. ఈరక్షణశ్రేణి నంతికోస్తాప్రాంతమునందలి ప్రతి అంగుళ ప్రదేశముమీదను అగ్నివర్షం కురిపించుటకు వీలగు విధమున ఫిరంగులు తుపాకులు అమర్చబడియున్నవి. ఈ అగ్నివర్షాన్ని తప్పించుకొని కోస్తా ప్రాంతంలో సేనలను దింపుటకు వీలగు ఒక అంగుళపు ప్రదేశం కూడ ఎచ్చటనులేదు. మిత్రవిమానాలు ఎన్నియో పర్యాయములు ఈ రక్షణలపై బాంబులవర్షం కురిపించియున్నను ఇవి చెక్కు చెదరక నిలచియున్నవనిన అవి ఎంత గట్టిగ నిర్మాణ బడినవో ఊహింపవచ్చును. ఇట్టిప్రబల నిరోధమును సృజించి మనసేనలు ఫ్రాన్స్ కోస్తాపై దిగుట,మనవైమానిక, వైమానిక, సైనిక బలముల ఉత్కృష్ట నిర్మాణమునకు నిదర్శనముగనున్నది. హాలండునుండి, స్పెయిను వరకు యున్న 1200 మైళ్ల పొడువు కోస్తా ప్రాంత పొడునును ఆరక్షణశ్రేణి వ్యాపించియున్నది. ఐరోపా దండయాత్రకై మిత్రరాజ్యములు తమ సన్నాహములు పూర్తిగావించుచుండ జెనరలు రోమెలు గారు ఈ రక్షణలనన్నిటిని స్వయముగ తనిఖీచేసి లోటు పాట్లను సరిచేసిరి.

రామదీపం

విన్నవులనూనెతో వెలించే "రామదీపం" తయారు చేసినవారికి 1942 సెప్టెంబరులో ప్రభుత్వం రూ 8400/- గ్రాంటుయిచ్చి, కొన్ని ప్రభుత్వకార్యాలయాలకు ఆ దీపాలు సప్లయి పొందెను. యుద్ధానంతరంగూడ యీ దీపాలు వ్యాప్తిలో నుండుటకై తగురీతి 'రామదీపం' మార్పుటకు 6 నెలలపాటు పరిశోధనలు చేయుటకు ఉత్పత్తివారుకు కోరినందున రూ 8000/- లు ప్రభుత్వంవారు పరిశ్రమలశాఖ జాయింటు డైరెక్టరు సిఫార్సుపై నొసంగిరి. ఆసేకరకొలదీపాలను తయారు చేయుట, వెలుతురు ఎక్కువ చేయుట, గ్రొత్తరకం వత్తిని తయారుచేసి దీపకళ ఎక్కువచేయుటకుతగుసాధనములరయుదురు.

సెరసిన వెంట్రుకలకు పరమౌషధము

KALA TEL (Regd.)
కాలా తేల్ (రిజిస్టర్డు)

భారతీయ వనౌషధులతో శాస్త్రీయపద్ధతులమీద చేయబడినది. తెల్లవెంట్రుకలను నరిచేయగల పుత్తమ ఔషధము. క్రమంగా వాడితే చదువుకునుంచీ నల్లని గ్రొత్తవెంట్రుకలు యెదుగుతవి. ప్రమాదకరమైన రసాయనికము లేవీ లేవు. వెంట్రుకలను రాలకుండా చేస్తుంది. సీసా 1-కి రు. 2-0-0 మాత్రమే పోస్టేజి వేరు. వర్తకు లందరివద్దను కెమిస్టులవద్దను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ కెమికల్ అండ్ పెర్ఫ్యూమరీ వర్క్సు,
సుత్తార్‌మండీ, లాహోర్.

బర్మాయుద్ధం

1-వ పేజీ తరువాయి

పోతూ పోతూ రస్తాపై మూడు వంతెనలు పడగొట్టగా మనం మళ్లీ చచ్చినట్టు కట్టుకోవలసి వచ్చింది.

కొహీమా దక్షిణాన బ్రిటిషువారు శత్రువు నెదుర్కొంటూ పోతున్నారు. మన పురోగమనాన్ని నిలుపదలచాలని చూస్తున్నాడు 60వ మైలువద్ద 'రోర్టుబాషా'ను తొలగించాం. మందుగుళ్ల దాటు కుంటూ ఒకవంతెనను మనసేనలు చేరగలిగినయి.

రాయిటర్సు ప్రత్యేక విలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు: అరడు కాకొండ శిఖరం మీంచి శత్రువు ఇంకా కదలలేదు! కంగ్లాటొంబి వుత్తరాన శత్రువుపై వత్తిడిచేస్తున్నాంగాని అభివృద్ధి చాలా మందంగా వుంది. 116 మైలు రాయివద్ద మాత్రం శత్రువు రస్తాపై వేసిన అడ్డును తీసేశాం. బిషన్‌పూర్ కదనరంగాన పదిచోట్ల యినా చిన్నచిన్న యుద్ధాలు జరుగుతున్నయి. మిట్కినాలో భీకరయుద్ధం జరగతోందిగాని ఎవరూ ఏమీ సాధించింది కనిపించదు. కొహేమంగు దాపుల మాత్రం చీనా సేనలపని బాగానే వుంది కొహేమంగుపై గుండ్లవర్షం కురుస్తోంది పట్నం అగ్నేయాన రెండు మైళ్లలో మిత్రసేన నిలచియున్నది. ఒకక్కరోజున 310 మంది శత్రుల పట్టుబెట్టాం. తొమ్మిది ఫిరంగులు చేజట్టాం.

అ. ప్రె. యుద్ధవిలేఖరి రాజామణి ఇట్లా తెలుపుతున్నాడు. అస్సాంలోకి శత్రువు చొచ్చుకువచ్చినా లెడో రస్తా మీంచి స్టిల్వెల్ సేనలకువచ్చే సప్లయిలకు శోకా కలగలేదు. వేగను వెంట వేగను సప్లయిలు తెచ్చి కుమ్మరిస్తోంది లెడో రస్తాన మనం ఎంతవరకు పురోగమించామంటే అది బ్రహ్మ రహస్యం, చెప్పకూడదు. ఎంతో భయపడిన వర్షాలువచ్చి మనయుద్ధాన్ని ఏమంతపాడు చెయ్యలేదు. కళ్లు, కాళ్ళు ఎగిరిపోయి, అంగవైకల్యమందిన సైనికులను వృత్తివిద్యలు గరపే శిబిరానికి నిన్న నేను పోయి చూచి వచ్చాను.

శత్రుసేనల ప్రబల నిరోధాన్ని మిత్ర ఫిరంగిదళం ప్రచండంగా ఎదుర్కొంటోందని స్టిల్వెల్ కార్యాలయప్రకటన చెబుతోంది. రాధాపూర్ వుత్తరాన రెండు పెద్ద శత్రుదాడులను అమెరికన్లు ఎదిర్చారు. మిట్కినా దక్షిణాన ఒక బలమైన శత్రు స్థావరం మిత్రవశమైంది. ఐరావతినది ఊర్పున మెయిగ్నాన్‌వద్ద శత్రు సరఫరా కేంద్రశాలతో భారతసేనలు పోరినయి 100 శత్రులు నివాతులయ్యారు. మోగాంగ్ లోయలో మాపేంగ్‌పై వుత్తరాన్నుంచి చైనాసేనలు దెబ్బతీస్తూండగా ఇతర సేనల చక్రబంధాన్ని పూర్తిచేస్తున్నయి.

కెరీలియన్ రక్షణశ్రేణి
సోవియట్ సేనలు ఛేదించినవి

మాస్కో, జూన్ 12:

జర్మను టాడ్ దుర్గనిర్మాణ ప్రవీణుల సహాయం ననుసరించి నిర్మింపబడ్డ కెరెలియన్ రక్షణశ్రేణిని సోవియట్లు పశ్చిమభాగములో గండికొట్టిరి. సోవియటు టాంకులు, సాయుధశకటాలు, కాల్బలాలు, పోరాట విమానాలను అండదేసికొని యీ గండిని విస్తరింపజేయుటకు గత 24 గంటలుగా యీ చోట దెబ్బతీస్తున్నవి. పటాపంచలైన ఫిన్నిషుదళాలు పాతిమా నర్వీసు శ్రేణివైపునకు ఉపసంహరిస్తున్నవి.

ఫిన్నుల శ్రేణిని సోవియట్లు మొదట భేదించిన తరువాత ఒక అగ్రసేన పశ్చిమోత్తరముగను, మరొకటి తూర్పుదిశగాను ఫిన్నులను చుట్టివేయటానికి ప్రయత్నిస్తున్నవి. పోరాటం అతి భీకరముగా జరుగుతూ ఫిన్నులకు అపారనష్టాలు కలుగుచున్నవి. రష్యనులు, విశేష విమానబలము సైనికబలము సమకూర్చుకొని పెద్దదెబ్బ తీస్తున్నారు. ఫిన్నులతో యీ యుద్ధమును శీఘ్రముగా పరిష్కారం చేసుకోవాలనే భావంతో రష్యనులు యీ రీతిని బ్రహ్మాండమైన యుద్ధసామగ్రిని సైన్యమును ఉపయోగించుచున్నారు. ఫిన్నులు యీ దెబ్బలను ధీరోదాత్తగా కాచుకోగలరనే విషయం సైభవిష్యత్ యుద్ధం ఆధారపడగలదు.

ఫిన్నిష్ ప్రకటన

కెరెలియన్ భూసంధి పశ్చిమభాగములో తీవ్రపోరాటం పగలు రాత్రికూడా జరిగినదని ఫిన్నిష్ ప్రకటన తెలుపుచున్నది.

రాజ్వాలాను సోవియట్లు ఆక్రమించారు

రష్యనులు రాజ్వాలాను ఆక్రమించారని యీరాత్రి సోవియటు ప్రకటన తెలిపినది. ఇక్కడ అభేద్యములైన పలు రక్షణలు వుండెను. వాటిలో కొన్నిటియందు జర్మనుసైనికు లున్నారు రష్యనులు వాటిలో కొన్నిటిని దాటిపోయి యీ పట్టణమును పట్టుకోగల్గిరి.

ఇతరరంగాలలో చెప్పదగిన మార్పేమీ లేదు. జూను 11 వ తేదీని 20 శత్రు విమానాలు నష్టపరుపబడెను. ఈ రాజ్వాలా అను పట్టణం లెనిన్‌గ్రాడుకు నాయవ్యమున సుమారు 28 మైళ్ల దూరంలోనున్నది నీని ఆక్రమణతో సోవియట్లు యిపుడు మరి 4 మైళ్లు ముందు జరిపేశారు.

మాంటుగొమరీ సేనాని

1-వ పేజీ తరువాయి

ఆక్రమించుకొనడం, అందుమీదటఅక్కడ బందోబస్తుచేసికొని మరికొంత ముందుకు పోరాటం సాగించడం అదంతా యిక్కడ అక్కరకురాదు. తుణికి వేగంగాదిగి తుణికి వేగంగా ముందుకు చొచ్చుకొనపోవాలి. ఈ విధంగా పురోగమించులో మనకు చాలా సైనికనష్టము కలిగినమాట వాస్తవమే. కారణ మేమంటే యీ సిమెంటు నిర్మితదుర్గ నిర్మాణములవద్ద చాలా ధైర్యస్థయిర్యములగల జర్మనులు ఉండి యుద్ధం చేశారు. మన సేనలు కొంతదూరం ముందుకు సాగివెళ్లిన పిమ్మటకూడా అక్కడక్కడ పొంచియుండిం జర్మను సైనికులు చాలామంది తుపాకులు కాల్చుచునే యుండిరి. ఒకచోట యింకా జర్మనులు పోరాడుచునే యున్నారు. ఈ రీతిగా చాటుమాటుగా తుపాకులను కాల్చిన వారిలో జర్మను స్త్రీలుకూడా ఉన్నారు. వారినికూడా మనసేనలు సంహరించాయి ఈ పోరాటంలో అమెరికనులే చాలామందిని కాల్చివేశారు.

కౌరింటనునదీ ముఖద్వారమునకు తూర్పుగా మనసేన దిగినపుడు అచట ఒక జర్మనుడివిజనుసేన కలదు. కాని ఇంకా ప్రశస్తమైన కోస్తారక్షణ జర్మనుసేనలు పనకవైపుగా ఉన్నాయి. అక్కడ హాజరుగా ఉన్న జర్మను డివిజనుకోస్తా రక్షణ సేన లేకపోయినప్పటికీ చాలా బాగా పోరాడింది.

మదరాసు ధరలు

మదరాసు, జూన్ 13:

చక్కెర: కాస్పురు 46-0 9- 49 2 9
బంగారు, వెండి: పవరను 1 కి (వెండరర)
51-6-0 పెట్టాలంగాడు తుం 74-8-0:
వీసవెండి తుంపు 100 కి (రెడ) 135-0-0:
కలంవెండి 1 కి 1 6 0.
పేల్చబడ్డు. ప్రత్యేకం.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూన్ 12

న్యూయార్కు ప్రత్తి: జూలై 21-29/21-32 అక్టోబరు 20 61/20 61: డిసెంబరు 20 34 20-34 జనవరి 20-26/20-26 మార్చి 20-09/20-10 మే 19-84/19-84
మిడ్లింగ్ హోదరు 22-25
జూలై (గరిష్టధర) 21-34
(కనిష్టధర) 21-23

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం	21-23
నేటి ముగింపు పెం	21-23

ఆంధ్ర ఇన్‌ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

1943 డిశంబరు 31 వ తేదీకో అంతమైన సంవత్సరంలో ఆంధ్రఇన్‌ష్యూరెన్సు కంపెనీ వ్యాపారాభివృద్ధి యీ క్రింది విధముగా నుండెనని కంపెనీ డైరెక్టరులు తమ 18 వ వార్షికనివేదికలో ప్రకటించియున్నారు.

రూ 6435570 మొత్తమును భీమాచేయుటకు 4068 కొత్త దరఖాస్తులు అందినవి. అంతకు ముందుసాలులో రు 3527740 భీమా చేయుటానికి 2433 దరఖాస్తులు మాత్రమే అందియుండెను. ఈ సంవత్సరపు దరఖాస్తులలో 3473 దరఖాస్తులు అంగీకరింపబడి రూ 5445025 భీమా వ్యాపారం సిద్ధించెను. ఈసాలు జీవితభీమానిధి మొత్తం రూ 4834406. ఈ మొత్తం గత సంవత్సరపు మొత్తానికంటె రూ 687532 ఎక్కువ పట్టాదార్లు చనిపోయినందుకల్ల అందిన క్లెయిముల మొత్తం రూ 142742. కాలపరిపక్వమైన భీమాపట్టాల క్లెయిముల మొత్తం రూ 124784 చనిపోయిన పట్టాదార్ల క్లెయిములకు రూ 123043 మొత్తమును కంపెనీవారు చెల్లించారు. కంపెనీ నిర్వహణపు ఖర్చు కూడా 28% నుండి ఈ సంవత్సరములో 25% కు తగ్గినది.

డా॥ మూల్పూరి రంగయ్యగారికి పెరోలు

మదరాసు, జూన్ 13:

తంజావూరు జిల్లాలో డెటెన్యూగా వున్న పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు మాజీ అధ్యక్షులు డాక్టరు మూల్పూరి రంగయ్యగారిని మద్రాసు ప్రభుత్వంవారు పది రోజులు పెరోలుపైన విడుదలచేసిరి.

మలబారులో తాడు పరిశ్రమ

మలబారులో కొబ్బరితాడు పరిశ్రమ నభివృద్ధిచేయు కొబ్బరితాడు పేను పనివారికి సహాయంచేయుటకును ఆరు సహకారసంఘములను స్థాపించి వాటికి మొత్తం రూ 3434/- ఉచితంగా యిచ్చుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. ముందుగ రెండు చోట్ల యీ సహకారసంఘములను ప్రారంభించెదరు.

నగల దొంగల అరెస్టు

ఇటీవల చెన్న నగరమున పలుచోట్లలో పిల్లలు వేసుకొని యుండిన బంగారు గొలుసులు ఉంగరాలు మున్నగునవి సుమారు 500 రూ విలువగల వస్తువులు చోరీ పోయియుండెను. వాటిని యిపుడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు నాగరాజరావు ఆచూకీ పట్టగల్గిరి. ఈ చోరీల సందర్భమున ముగ్గురు అరెస్టు చేయబడియున్నారు.

మైసూరులో ఎన్నికలు

బెంగుళూరు, జూను 12:

మైసూరులో ఇటీవల రాజకీయ ఖైదీల విడుదలనల్ల ఏర్పడిన సౌమ్యపరిస్థితుల ఫలితంగ మైసూరు శాసనసభలకు వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలలో ఎన్నికలు జరుపవలెనని ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

ఎన్నికల సందర్భమున అనుసరించవలసిన విధానాన్ని త్వరలో మైసూరు స్టేటు సంఘంవారు నిర్ణయించి కొనెదరు. ఈ సంఘపు ప్రతినిధులు కొందరు త్వరలో పూనాకు వెళ్లి గాంధి మహాత్ముని సందర్శించి మైసూరు రాజకీయముల గురించి పూర్తి వివరాలు తెలిపి, వారి సలహా గైకొనెదరని తెలియుచున్నది.

వేరు, ప్రఖ్యాతి, ఐశ్వర్యం

ఫిలిం నటులుగా చేరి, పేరుప్రఖ్యాతి, ఐశ్వర్యం గడించండి. వివరాలకు 2 అణాల స్టాంపులతో వ్రాసుకొనుడు. 6(2-57)

E. A. ACADEMY, LTD.,
P. Box No. 233, Lahore.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సంవర ఫలితం నెలలవారీ రు 2.
పండిత నేమాని సోమేశం కర్మ, కాకినాడ.

సోనవాల కెమికల్సు

ఆరోగ్యకర పరుపు నిర్మాణములకు

ఆషర్ అండ్ కో,
వడ్డాది, బొంబాయి 3.



ఆపరేషన్ లేదు

6500 కేసులు నయము చేయబడినవి

Tonsinol cures enlarged tonsils without operation.

టాన్‌సినాల్ గొంతుకండలను (టాన్‌సిల్సు) ఆపరేషన్ లేకయే గ్యారంటీగా కుదుర్చును.

11-6-44 నుండి 30-6-44 వరకు జరుగుచున్న గోదావరిపుష్కరమహోత్సవమందు నెలకొల్పిన మా 19 నెంబరు స్టాలునందు గొంతుకలో పెరిగిన కండలను, చెవి, ముక్కు సంబంధమైనవ్యాధులకు ఆపరేషన్ లేకయే నయముచేయబడును. మరియు జ్ఞాపకశక్తి, నపుంసకత్వము మొదలగు వ్యాధులకు 16 వ తేదీనుండి 19 వ తేదీవరకు మా డాక్టర్ డి. అప్పారావు యల్.ఐ.యమ్. టాన్‌సిల్సు & వైటాలిటీ స్పెషలిస్టుసంహాసు మా స్టాలునందు పొందవచ్చును. టాన్‌సినాల్ అన్ని మందుల షాపుల్లో దొరకును.

టాన్‌సినాల్ లేబరేటరీ, 58 గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.

అఖండగౌతమీ పుష్కరోత్సవములు

విజ్ఞానసభలు - రాజమహేంద్రవరము

బసలు, భోజనములు ఏర్పాట్లనుగురించి

పుష్కరమునకు వచ్చేజనుల ఉపయోగంనిమిత్తం విజ్ఞానసభవారు యీక్రింద నదహరించిన యేర్పాట్లు, రాజమండ్రి సీతంపేటలో చేసియున్నారు. పంటిగా నుండదలచినవారికి విడిగా గదులు (అద్దెరోజుకు రు 2/-) కుటుంబములతో నుండదలచినవారికి 2 గదులు 1 వసారాతోకూడిన వాటా (అద్దె రోజుకు రు 4/-) భోజనసదుపాయములు వేరుగా అచ్చటనే చేయబడియున్నవి.

బోర్డింగు లాడ్జింగు సదుపాయములు కావలసినవారు ముందుగా వైకంయావస్తు పంపించి రిజర్వు చేసుకోవలసియుంటుంది. తబిళ్లకై సెక్రటరీగారిని తెలుసుకోవలసియుంటుంది.

షరా: విజ్ఞానసభలవిషయమైన పనికి సహాయపడగలందులకున్ను గౌతమీ విద్యాపీఠమును నవనిర్మాణ స్థాపించుటకు ప్రయత్నించుటకున్ను విజ్ఞానసభవారు యీయేర్పాట్లను చేసియున్నారు. కాబట్టి దయయుంచి యెల్లరున్ను ప్రేక్షకులకు టిక్కెట్లను (రు 10/-) గాని దిలిగేటు టిక్కెట్లనుగాని (రు 5/-) పుచ్చుకొనిన్ని యీపవిత్రమహోత్సవమును జయప్రదముగా జరిపించి లోద్వదగలందులకు మిక్కిలి కోరదమైనది.

కాంట్రాక్టరు జగన్నాథరావు, గోపాలరావు,
సెక్రటరీ & ట్రస్టీలు.

మూత్రవ్యాధి

ఒకరోగి నిజమైన కథ

"అయ్యా, నేను డాక్టరును చూచిన రెండేండ్ల క్రితం వరకు చాలకాలం అమిత బాధపడ్డాను. దాహం, కాళ్లతీపు, అలసట, నిస్సత్తువ యివి నా లక్షణాలు. ఒక డాక్టరు యిచ్చిన యిన్సులైన్ మందువల్ల ప్రయోజనం లేకపోయింది. డయామెలిన్ గురించి న్యూజిలాండ్ కేడిమోలో విని వెంటనే ఆ మందు తెప్పించాను.

మొదటివారం గడచిన తరువాత కొంచెం గుణం కనబడ్డది. డయామెలిన్‌వల్ల యిపుడు మంచి ఆరోగ్యం చేకూరింది. ప్రతిరోజు చేస్తూన్న మూత్రపరీక్షలో చక్కెర జాడే కనబడటం లేదు."(సం.) ఎఫ్. మిచెల్.

రోజూ మాకు యిటువంటివి అనేక జాబులు వస్తున్నవి. ఒకబుడ్డి వాడిచూడండి. దాని మహత్తుకు ఆశ్చర్యపోతారు. ప్రతి పెద్దమందుల దుకాణంలోను కెమిస్టువద్దను దొరుకుతుంది. బుడ్డి వెల రు 5/-లు. లేదా దిగువ అడ్రెసుకు వ్రాసి వి. పి. పి. గా తెప్పించుకోండి. పోస్టేజి ఉచితము.

DIAMELIN, P. B. No. 55, Delhi.
(కోరినవారికి పూర్తి వివరాలు పంపుతాము)
సోల్ యేజంట్లు:
అప్పా అండ్ కో.,
చైనాబజారు, మద్రాసు.

పో. బా. 3116 యునైటెడ్ ఏజన్సీస్ లిమిటెడ్, బొంబాయి. (ఆంధ్రపత్రికకు)
బ్యూటు 1-కి రు 1/-వంతున అన్నిస్టోర్లలో దొరకును

శ్రీ గనోక్సైల్ అన్నిచోట్ల దొరకును

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును.
ఈశ్వర ఫార్మసీ, పి.బి.127. మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Pattrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.